మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక





Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY

AP State General Secretary
MALAMAHANADU

AP State Joint Secretary
National Consumer Right Commission

Founder & Chairman
Swarna Sagaram Foundation

9440352036
9666038944
vkdvijay09@gmail.com



మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 137 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | మంగళవారం 13 మే 2025 | వెల : 2-00




### రష్యా మరో ఆఫర్..

## భారత్‌కు ఎస్-500

- ఎస్-500 క్షిపణి విధ్వంసక వ్యవస్థను కూడా అందించేందుకు రష్యా ఆఫర్ చేసినట్టు తెలుస్తోంది
- దేశీయంగా వీటిని తయారు చేద్దామని ప్రతిపాదించినట్టు సమాచారం.
- భూవాతావరణంలో వచ్చే దాదాపు అన్ని రకాల టార్గెట్స్‌ను నాశనం చేయగలిగే సామర్థ్యం దీని సొంతం.





## కరాచీలోని క్షిపణి స్థావరంపై భారత్ దాడి

- ఐఏఎఫ్ అధికారి వెల్లడి
- అక్కడున్న సర్ఫేస్ టు ఎయిర్ క్షిపణి స్థావరానికి నష్టం
- 'మా వైమానిక రక్షణ సంసిద్ధత సైనిక స్థావరాలకు లేదా పౌరులకు భూమిపై ఎలాంటి నష్టం జరగకుండా చూసుకున్నది
- అయితే, శత్రువు మరోసారి బలప్రదర్శనకు దిగాడు. పోరాటం కోరుకున్నాడు.

### పాక్ గుండెలపైనే

# దాడులు చేశాం

- అణ్వస్త్ర బెదిరింపులను సహించం
- ఉగ్రవాదులు, వారికి ఆశ్రయమిచ్చే ప్రభుత్వాల్ని వేర్వేరుగా చూడం
- నుదుట సిందూరాన్ని తుడిచే సాహసం చేస్తే వాటి ప్రధాన కార్యాలయాలనే తుడిచిపెట్టేశాం
- భద్రతా బలగాల తెగువ, పరాక్రమం తిరుగులేనివి
- ఉగ్రవాద స్థావరాలనే కాదు.. నైతిక స్థైర్యాన్నీ బదాబదలు చేశాం
- మన దాడులతో పాక్‌కు ఊహకు కూడా అందనంత విధ్వంసం
- అందుకే ప్రపంచ దేశాల్ని వేడుకుంది.. పరుగెత్తుకుంటూ వచ్చింది
- మేడిన్ ఇండియా రక్షణ వ్యవస్థల సత్తా ప్రపంచానికి తెలిసింది
- ఉగ్రవాదం, చర్చలు ఒకేసారి కుదరవు..
- ఉగ్రవాదం, వాణిజ్యం ఒకే బాటలో పయనించలేవు..
- రక్తం, నీళ్లు కలిసి ప్రవహించ లేవు..
- జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ





### గతకొన్నేళ్లుగా ఉగ్రవాదం

## తీరులో మార్పు వచ్చింది

- లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘయ్
- అమాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారు.
- పర్యాటకులు, భక్తులు, యాత్రికులే లక్ష్యంగా దాడులు చేస్తున్నారు'
- మన ఎయిర్ ఫీల్డ్‌లను, లాజిస్టిక్స్‌ను టార్గెట్ చేయడం చాలా కఠినమైన అంశం

### ఏజెన్సీలో స్థానిక

# గిరిజనులకే ఉద్యోగాలు

- 100% కల్పించేందుకు కట్టుబడి ఉన్నాం
- రద్దయిన జీవో 3 పునరుద్ధరణకు చర్యలు
- సుప్రీంకోర్టు మార్గదర్శకాలు పాటిస్తూనే.. అవకాశాలపై అధ్యయనం చేయండి
- గిరిజన సంక్షేమ శాఖ సమీక్షలో సీఎం ఆదేశాలు



**స్వర్ణసాగరం అమరావతి**

ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో వంద శాతం కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు అన్నారు. సోమవారం ఆయన గిరిజన సంక్షేమశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానిక గిరిజనులకు 100 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు 2000 సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రంలో జీవో నంబర్ 3 తెచ్చామని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. 2020 లో న్యాయ సమీక్షలో రద్దు అయిన ఆ జీవో పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్షించారు. సుప్రీంకోర్టు ఆదేశాలు, మార్గదర్శకాలు పాటిస్తూనే.. జీవో 3 పునరుద్ధరణకు అవకాశాలపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. - మిగతా3లో

# నర్సుల సేవలు అమోఘం



- ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా నర్సులకు సత్కారం
- నర్సుల చేతి స్పర్శ కూడా రోగిలో మానసిక స్థైర్యాన్ని, సాంత్వన కలిగిస్తుంది
- 'విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరచిపోరు.

**స్వర్ణసాగరం అమరావతి**

వైద్య రంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామాన్యమని, ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో... రోగులకు స్వస్థత కలిగేలా వృత్తికి గౌరవాన్ని తీసుకువస్తున్నారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొనియాడారు. నిస్వార్థంగా వారు అందించే సేవలు వెలకట్టలేనివని అన్నారు. నర్సుల చేతి స్పర్శ కూడా రోగిలో మానసిక స్థైర్యాన్ని, సాంత్వన కలిగిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న స్టాఫ్ నర్సులతో సమావేశం అయ్యారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రశంసనీయ సేవలు అందించిన ఎనిమిది మంది స్టాఫ్ నర్సులను సత్కరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరచిపోరు. మీరు పడే శ్రమ, కష్టం నాకు తెలుసు. కోవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా మీరు విధులు నిర్వర్తించిన విధానం మరువలేం. ఇటీవల సింగపూర్ లో నా కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదానికి గురైనప్పుడు ఆసుపత్రిలో - మిగతా3లో





### ప్రతి ఏటా

## నర్సులకు అవార్డులు


- ప్రభుత్వ ఆసుపత్రుల్లో నర్సుల సేవలు అద్వితీయం
- ప్రతి ఒక్కరూ హక్కులతోపాటు బాధ్యతలు తెలుసుకోవాలి
- కాంట్రాక్ట్ పద్ధతిన త్వరలో 5,300 నర్సింగ్ పోస్టుల భర్తీ
- అంతర్జాతీయ నర్సుల దినోత్సవంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

మీ కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# పాక్ గుండెలపైనే దాడులు చేశాం

స్వర్ణసాగరం న్యూఢిల్లీ




అణు బెదిరింపులకు భారత్ బెదిరేది లేదని, అణ్వస్త్ర బ్లాక్ మెయిలింగ్‌ను ఏమాత్రం సహించేది లేదని పాకిస్థాన్‌కు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తేల్చి చెప్పారు. అణ్వస్త్ర బూచిని చూపించి ఉగ్రవాద స్థావరాలను నిర్వహిస్తే కచ్చితమైన, నిర్ణయాత్మక దాడులు తప్పవని హెచ్చరించారు. ఉగ్రవాదులకు, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారికి మధ్య ఏమాత్రం తేడా లేదని, ఉగ్రవాద నాయకులను, వారికి ఆశ్రయం ఇచ్చే ప్రభుత్వాలను భారత్ వేర్వేరుగా చూడదని పునరుద్ఘాటించారు. భారత సైన్యం హతమార్చిన ఉగ్రవాదుల అంత్యక్రియలకు పాకిస్థాన్ సైనికాధికారులు హాజరయ్యారని, దీనిని ప్రపంచమంతా చూసిందని, ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదంలో పాకిస్థాన్ పూర్తిగా కూరుకుపోయిందనడానికి ఇది మరో నిదర్శనమని చెప్పారు. మన కుమార్తెలు, చెల్లెళ్ల నుదుటిపై సింధూరాన్ని తుడిచే సాహసాన్ని ఉగ్రవాదులు చేశారని, దానికి ప్రతిగా ఉగ్రవాదం ప్రధాన కార్యాలయాలనే తుడిచిపెట్టేశామని, దాంతో, సిందూరాన్ని తుడిచేస్తే పరిణామాలు ఎలా ఉంటాయో ఇప్పుడు ప్రతి ఉగ్రవాదికి తెలిసిందని అన్నారు. మన సరిహద్దుల్లో దాడులు చేయడానికి పాకిస్థాన్ సిద్ధమైందని, కానీ, భారత్ మాత్రం నేరుగా దాని గుండెలపైనే తన్నిందని చెప్పారు. ఉగ్రవాదంపై పోరును ఆపరేషన్ సిందూర్ పునర్ నిర్వచించిందని, సరికొత్త బెంచ్ మార్క్‌ను నిర్దేశించిందని వ్యాఖ్యానించారు.

పాకిస్థాన్‌లో భారత్ సృష్టించిన యుద్ధ బీభత్సానికి తట్టుకోలేక ఆ దేశం కాళ్ల బేరానికి వచ్చిందని, మరోసారి ఉగ్రవాదానికి పాల్పడబోమని చెప్పిందని, అందుకే తాము కూడా కాల్పుల విరమణకు అంగీకరించామని చెప్పారు. పాకిస్థాన్‌లో చర్చలంటూ జరిగితే ఉగ్రవాదం, పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను అప్పగించడంపైనేనని తేల్చి చెప్పారు. ఉగ్రవాదం, చర్చలు ఒకేసారి జరగవని, ఉగ్రవాదం, వాణిజ్యం ఒకే బాటలో సాగవని, రక్తం, నీళ్లు ఒకేసారి ప్రవహించవని స్పష్టం చేశారు. పహల్గాంలో ఉగ్ర దాడి.. అనంతరం ఉగ్రవాదుల పీచమణచడానికి భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో సోమవారం రాత్రి 8 గంటలకు ఆయన జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

**ఆపరేషన్ సిందూర్.. భావోద్వేగాల ప్రతీక**

ఆపరేషన్ సిందూర్ అనేది కేవలం ఒక్క పేరు మాత్రమే కాదు.. అది కోట్లాదిమంది భారతీయుల భావోద్వేగాలకు ప్రతీక. న్యాయం జరగాలని చేసిన దృఢమైన సంకల్పం. దీనినే ఈనెల ఆరేడు తేదీల్లో ప్రపంచం మొత్తం చూసింది. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు, శిక్షణ శిబిరాలపై మన సైనిక బలగాలు కచ్చితమైన దాడులు చేశాయి. వాటిని తిరుగులేని దెబ్బతీశాయి. భారత్ ఇంత సాహసోపేతమైన అడుగులు వేస్తుందని ఉగ్రవాదులు ఎన్నడూ ఊహించి ఉండరు. కానీ, మాకు దేశమే తొలి ప్రాధాన్యమనే సంకల్పంతో జాతి మొత్తం ఏకమైంది. దృఢమైన నిర్ణయాలు తీసుకున్నాం. ప్రభావశీల ఫలితాలు వచ్చాయి. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై మన క్షిపణి, డ్రోన్ దాడులు ఉగ్రవాదుల మౌలిక సదుపాయాలనే కాదు.. వారి నైతిక స్థైర్యాన్ని కూడా బదాబదలు చేశాయి. బహావల్పూర్, మురుడ్కేల్లోని స్థావరాలు ఎప్పటి నుంచో ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాద కేంద్రాలు. అమెరికాలో 9/11, లండన్లోని ట్యూబ్ బాంబింగ్స్, దశాబ్దాలుగా భారత్‌లో ఉగ్రవాద దాడులు సహా ప్రపంచవ్యాప్తంగా ఉగ్ర కార్యకలాపాలకు వీటికి సంబంధం ఉంది. భారతీయ మహిళల పరువును తుడిచేయడానికి ఉగ్రవాదులు సాహసిస్తే.. భారతదేశం ఉగ్రవాద ప్రధాన కార్యాలయాలనే తుడిచిపెట్టేసింది. ఈ ఆపరేషన్లో వంద మందికిపైగా కరడుగట్టిన ఉగ్రవాదులు హతమయ్యారు. దశాబ్దాలుగా భారత్‌లో ఉగ్రదాడుల సూత్రధారులూ వీరిలో ఉన్నారు. భారత్‌కు ఉగ్ర ముప్పుగా పరిణమించిన వారిని అంతే వేగంగా హతమార్చాం.

**ఉగ్రవాదంపై పోరుకు సిందూరమే మా విధానం**

ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ, బీఎస్‌ఎఫ్ వంటి సైనిక దళాలు, పారా మిలటరీ యూనిట్లు ఇప్పటికీ అప్రమత్తంగానే ఉన్నాయి. అన్ని వేళలా దేశ భద్రతకు హామీ ఇస్తున్నాయి. ఉగ్రవాదంపై పోరులో ఆపరేషన్ సిందూర్ ఇక నుంచి భారత సువ్యవస్థిత విధానం. భారత వ్యూహాత్మక వైఖరిలో నిర్ణయాత్మక మార్పు. ఉగ్రవాద వ్యతిరేక పోరాటాలకు ఈ ఆపరేషన్ సరికొత్త ప్రమాణాన్ని నిర్దేశించింది. మన భద్రతా సిద్ధాంతానికి మూడు మూల స్తంభాలున్నాయి. ఒకటి.. నిర్ణయాత్మక ప్రతి దాడి. భారత్‌పై ఉగ్రవాద దాడి జరిగితే.. బలంగా, తిరుగులేని విధంగా జవాబు ఇవ్వడం. భారత్ తన సొంత విధానాలతోనే ప్రతి దాడి చేస్తుంది. ఉగ్రవాద స్థావరాలను వాటి మూలాల్లోనే గురి పెడుతుంది. రెండోది.. అణు బ్లాక్ మెయిలింగ్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు. అణ్వస్త్ర బెదిరింపులకు భయపడేది లేదు. అణు బూచి చూపించి ఉగ్ర స్థావరాలను నిర్వహిస్తే.. కచ్చితమైన, నిర్ణయాత్మక దాడులు చేస్తాం. మూడోది.. ఉగ్రవాదులు, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించేవారి మధ్య ఎటువంటి తేడా చూడం. ఉగ్రవాద నాయకులు, వారికి ఆశ్రయమిచ్చే ప్రభుత్వాలను వేర్వేరుగా చూడం. మనం హతమార్చిన ఉగ్రవాదుల అంత్యక్రియలకు పాక్ సీనియర్ సైనికాధికారులు హాజరయ్యారు. అంటే, ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదంలో పాక్ ఏ స్థాయిలో కూరుకుపోయిందో సుస్పష్టమైంది. ఈ వికల వాస్తవాన్ని ప్రపంచమంతా మరోసారి కళ్లారా చూసింది. ముప్పు నుంచి తన పౌరులను కాపాడుకోవడానికి భారత్ నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటూనే ఉంటుంది.

**ఉగ్రవాద శకం కాదు**

యుద్ధాల్లో పాకిస్థాన్‌ను భారత్ ఎప్పటికప్పుడు ఓడిస్తూనే ఉంది. దేశ సైనిక శక్తికి సంబంధించి ఆపరేషన్ సిందూర్ సరికొత్త కోణాన్ని ఆవిష్కరించింది. ఎడారుల్లోనే కాదు.. పర్వత ప్రాంతాల్లో యుద్ధాల్లో భారత్‌కు తిరుగులేని సామర్థ్యం ఉంది. తాజాగా అత్యాధునిక యుద్ధంలోనూ భారత్ పైచేయి చాటింది. ఈ ఆపరేషన్లో.. మేడిన్ ఇండియా రక్షణ పరికరాల సత్తా సుస్పష్టంగా రుజువైంది. 21వ శతాబ్దపు యుద్ధంలో బలీయమైన శక్తిగా మేడిన్ ఇండియా రక్షణ వ్యవస్థలు రావడాన్ని ప్రపంచం ఇప్పుడు కళ్లారా చూసింది. అన్ని రూపాల్లో ఉగ్రవాదంపై పోరాటానికి ఐకమత్యమే భారత్ అతి పెద్ద బలమని ఇప్పుడు రుజువైంది. ఇది యుద్ధాల యుగం కాదు. అలాగే, ఉగ్రవాద శకమూ కారాదు. సురక్షిత, అత్యుత్తమ ప్రపంచం కావాలంటే ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించరాదు.

**ఉగ్రవాదం పాకిస్థాన్‌నే మింగేస్తుంది**

పాకిస్థాన్ ప్రభుత్వం, సైన్యం ఎప్పటికప్పుడు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూనే ఉన్నాయి. పాకిస్థాన్ పతనానికి కూడా ఇటువంటి చర్యలే కారణమవుతాయి. ఉగ్రవాదానికి ఇలాగే చేయూత ఇస్తే ఏదో ఒక రోజు పాకిస్థాన్‌నే మింగేస్తుంది. పాకిస్థాన్ బయటపడాలంటే ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయాల్సిందే. శాంతికి ఇది తప్ప మరో మార్గం లేదు. ఉగ్రవాదం, చర్చలు సహజీవనం సాగించలేవు. ఉగ్రవాదం, వ్యాపారం ఒకే బాటలో పయనించలేవు. రక్తం, నీళ్లు కలిసి ప్రవహించలేవు. పాకిస్థాన్‌తో ఎప్పుడైనా చర్చలంటూ జరిగితే అది కేవలం ఉగ్రవాదంపైనే. పాక్‌తో సంప్రదింపులంటూ జరిగితే అది పాక్ ఆక్రమిత కశ్మీర్‌పైనే. సుదీర్ఘ కాలంగా మా విధానం ఇదే. ఈ రోజు బుద్ధ పూర్ణిమ. శాంతి మార్గాన్ని శక్తి నిర్దేశించాలని బుద్ధుడు ప్రవచించాడు. శాంతి, సౌభాగ్యాల దిశగా మానవత్వం ముందుకు అడుగులు వేయాలి. శాంతిని నిలబెట్టుకోవాలంటే భారత్ బలంగా ఉండాలి. అంతేనా.. అవసరం వచ్చినప్పుడు ఆ శక్తిని ప్రదర్శించాలి కూడా. తన సిద్ధాంతాలను కాపాడుకోవడానికి భారత్ సంకల్పాన్ని ఇటీవలి ఘటనలు ప్రదర్శించాయి. భారత భద్రతా దళాల తెగువకు మరోసారి వందనం. భారతీయుల ఐక్యత, ధైర్యానికి అభివందనం.

**పాకిస్థాన్ పరుగెత్తుకుంటూ వచ్చింది**

భారత్ బలంగా, కచ్చితంగా దాడులు చేయడంతో పాకిస్థాన్ తీవ్ర నిరాశానిస్పృహల్లో కూరుకుపోయింది. ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదంపై పోరుకు చేతులు కలపడానికి బదులుగా.. ప్రమాదకర ఆటకు తెరలేపింది. మన పాఠశాలలు, కాలేజీలు, గురుద్వారాలు, మందిరాలు, పౌర ఆవాసాలపై దాడులు చేసింది. అంతటితో ఆగలేదు. సైనిక స్థావరాలపైనా గురిపెట్టింది. కానీ, ఈ దాడి పాకిస్థాన్ దుర్బలత్వాన్ని బయటపెట్టింది. భారతదేశ అడ్వాన్స్‌డ్ వాయు రక్షణ వ్యవస్థల ముందు దాని క్షిపణులు, డ్రోన్లు కట్టె పుల్లల్లా తేలిపోయాయి. వాటిని గగనతలంలోనే నిర్వీర్యం చేశాయి. భారత సరిహద్దుల్లో దాడులు చేయాలని సిద్ధపడితే.. పాకిస్థాన్ నట్టింట్లోకి వెళ్లి గుండెలపైనే భారత్ గట్టిగా మోదింది. భారత క్షిపణులు, డ్రోన్లు అత్యంత కచ్చితత్వంతో దాడులు చేశాయి. పాక్ ఎప్పటినుంచో ఎంతో గొప్పగా చెప్పుకొనే దాని వైమానిక స్థావరాలను ఎందుకు పనికి రాకుండా ధ్వంసం చేశాయి. కేవలం 3రోజుల్లోనే పాకిస్థాన్ ఊహకు కూడా అందనంత విధ్వంసం జరిగింది. భారత్ ప్రతి దాడులతో పాకిస్థాన్ ఉద్రిక్తతలు చల్లారేందుకు దారులు వెతుక్కుంది. తమకు ఊరట కల్పించాలంటూ ప్రపంచ దేశాలను వేడుకుంది. మే 10న మధ్యాహ్నం పాక్ మిలటరీ అధికారులు మన డీజీఎంవో వద్దకు పరుగెత్తుకు వచ్చారు. ఉగ్రవాద కార్యకలాపాలన్నీ పూర్తిగా నిలిపివేస్తామని, భారత్‌పై సైనిక దాడిని కూడా ఆపేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే, పరిస్థితిని భారత్ సమీక్షించింది. పాక్ సైనిక, ఉగ్రవాద స్థావరాలపై ప్రతి దాడులను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించింది. ఇది తాత్కాలికంగా నిలిపివేతే. కానీ ముగింపు కాదు. రాబోయే రోజుల్లో పాకిస్థాన్ ప్రతి అడుగునూ భారత్ నిరంతరం గమనిస్తుంది.

**సైనిక దళాలకు, శాస్త్రవేత్తలకు సెల్యూట్**

ఇటీవల భారత్ సహనం, సమర్థతను దేశమంతా చూసింది. ఇందుకు ప్రతి భారతీయుడి తరఫున సైనిక దళాలు, నిఘా సంస్థలు, శాస్త్రవేత్తలకు సెల్యూట్ చేస్తున్నాను. ఆపరేషన్ సిందూర్ లక్ష్యాలను సాధించడంలో మన సైనికులు తిరుగులేని ధైర్యాన్ని ప్రదర్శించారు. వారి తిరుగులేని పరాక్రమాన్ని దేశంలోని ప్రతి తల్లి, సోదరి, కుమార్తెకు అంకితం ఇస్తున్నాను. పహల్గాం ఉగ్ర దాడి మొత్తం ప్రపంచాన్నే కుదిపేసింది. అమాయక పౌరులు సెలవులకు వెళితే.. కుటుంబ సభ్యులు, పిల్లల కళ్లెదుటే వారిని మతం అడిగి మరీ అతి కిరాతకంగా చంపేశారు. దేశ సామరస్యాన్ని ముక్కలు చేయడానికి చేసిన నీచ ప్రయత్నం ఇది. అందుకే, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకోవాలంటూ ప్రతి పౌరుడు, ప్రతి రాజకీయ పార్టీ.. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఏకతాటిపై నిలిచారు. అందుకే, ఉగ్రవాదులను ఏరివేయడానికి సైనిక దళాలకు ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది. భారత మహిళల గౌరవానికి భంగం కలిగిస్తే ఎటువంటి పరిణామాలు ఎదురవుతాయో ఇప్పుడు ఉగ్రవాద సంస్థలకు సుస్పష్టంగా అర్థమైంది.

## కరాచీలోని క్షిపణి స్థావరంపై భారత్ దాడి




**న్యూఢిల్లీ:** పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరుతో చేపట్టిన సైనిక దాడిలో పాకిస్థాన్‌కు భారత్ చుక్కలు చూపించింది. సరిహద్దులో ఉద్రిక్తతలు పెంచిన ఆ దేశానికి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ (ఐఏఎఫ్) ధీటుగా బదులిచ్చింది. కరాచీ సమీపంలోని కీలకమైన సైనిక స్థావరం మాలిర్ కంటోన్మెంట్‌పై దాడి చేసింది. అక్కడున్న సర్ఫేస్ టు ఎయిర్ క్షిపణి స్థావరానికి నష్టం కలిగించింది. కాగా, సోమవారం త్రివిధ దళాధికారుల మీడియా సమావేశం సందర్భంగా ఎయిర్ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్, ఎయిర్ మార్షల్ కేకే భారతి దీనిని ధృవీకరించారు. పాకిస్థాన్ డ్రోన్, యూఏవీ దాడులకు ప్రతిస్పందనగా ఆ దేశ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపారు. 'మా వైమానిక రక్షణ సంసిద్ధత సైనిక స్థావరాలకు లేదా పౌరులకు భూమిపై ఎలాంటి నష్టం జరుగకుండా చూసుకున్నది. అయితే, శత్రువు మరోసారి బలప్రదర్శనకు దిగాడు. పోరాటం కోరుకున్నాడు. దానికి మేం సిద్ధంగా ఉన్నాం. కచ్చితమైన ప్రతిస్పందనలో మరోసారి అతడి (పాకిస్థాన్) సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నాం. మాలిర్ కంటోన్మెంట్‌లోని ఎస్‌ఏఎం (సర్ఫేస్–టు–ఎయిర్ క్షిపణి) స్థావరం కూడా ఇందులో ఉన్నది' అని మీడియాకు వెల్లడించారు. భారత వైమానిక దాడుల్లో పాకిస్థాన్‌లోని సర్గోధా, రహీం యార్ ఖాన్, చక్లాలాలోని నూర్ ఖాన్, సుక్కూర్, భోలారి, జకోబాబాద్ వైమానిక స్థావరాలకు గణనీయంగా నష్టం జరిగిందని ఆధారాలతో సహా ఆయన వివరించారు.

## రష్యా మరో ఆఫర్.. భారత్‌కు ఎస్-500



ఇంటర్నెట్ డెస్క్: భారత గగనతల రక్షణ వ్యవస్థకు ఎస్–400 సిస్టమ్ కీలకంగా మారింది. పాక్ ప్రయోగించిన మిసైళ్లు, మొదలు అనేక గగనతల దాడులను ఎస్–400 సమర్థవంతంగా తిప్పికొట్టింది. అయితే, ఇంతకు మించిన సామర్థ్యం గల ఎస్–500 క్షిపణి విధ్వంసక వ్యవస్థను కూడా అందించేందుకు రష్యా ఆఫర్ చేసినట్టు తెలుస్తోంది. దేశీయంగా వీటిని తయారు చేద్దామని ప్రతిపాదించినట్టు సమాచారం.

**ఏమిటీ ఎస్–500**

ఎస్–400 కంటే ఎక్కువ సామర్థ్యంతో ఎస్–500ను రూపొందించారు.. నిపుణులు చెప్పేదాని ప్రకారం, బహుళ దశలు కలిగిన ఈ వ్యవస్థ శత్రుదేశ అస్త్రాలను ధ్వంసం చేయగలదు. అటు అంతరిక్షంలోని టార్గెట్స్ కూడా ధ్వంసం చేయగలదు. భూవాతావరణంలో వచ్చే దాదాపు అన్ని రకాల టార్గెట్స్‌ను నాశనం చేయగలిగే సామర్థ్యం దీని సొంతం. ఫైటర్‌జెట్స్, క్రూయిజ్ మిసైల్స్, హైపర్‌సానిక్ మిసైల్స్, శత్రుదేశ నిఘా శాటిలైట్స్‌ను కూడా తుత్తునియలు చేయగలదు. భూఉపరితలం నుంచి 200 కిలోమీటర్ల పైన ఉన్న టార్గెట్స్‌ను కూడా నాశనం చేయగలిగే సామర్థ్యం దీని సొంతం. మొత్తం 600 కిలోమీటర్ల పరిధిలోని శత్రుదేశ మిసైళ్లు మొదలు విమానాల వరకూ ఏవీ దీని ధాటి ముందు నిలువలేవు. మాక్ 20 వేగంతో వస్తున్న 10 టార్గెట్స్‌ను ఏకకాలంలో ధ్వంసం చేయగల సత్తా దీనికి ఉంది. ఎస్–500ను అల్మాజ్ ఆంటే సంస్థ డిజైన్ చేసింది. 2021లో దీన్ని రష్యా అంతరిక్ష భద్రతా దళంలో ప్రవేశపెట్టారు. దీనికి సంబంధించిన తొలి రెజిమెంట్ ఇప్పటికే అందుబాటులో ఉంది. ఒక వేళ ఈ వ్యవస్థ అందుబాటులోకి వస్తే భారత్ దీన్ని సరిహద్దు రాష్ట్రాలైన పంజాబ్, రాజస్థాన్, ఈశాన్య రాష్ట్రాలు, లద్దాఖ్ అరుణాచల్ ప్రదేశ్‌లతో పాటు తీర ప్రాంతాలై ముంబై, చెన్నై, వైజాగ్ నగరాలకు రక్షణగా మోహరించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. చైనా, పాక్ దాడులను తిప్పి కొట్టేందుకు వీలుగా వీటి మోహరింపు ఉంటుందని చెబుతున్నారు.

## భారత్‌కు మద్దతుగా బెలుచిస్తాన్ ఆర్మీ

**ఇస్లామాబాద్ :** భారత్ పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది.. సోమవారం ఇరు దేశాల మధ్య చర్చలు జరగనున్నాయి. ఈ క్రమంలో బలూచ్ లిబరేషన్ ఆర్మీ కీలక ప్రకటన చేసింది. భారత్‌కు మద్దతు ప్రకటించిన బలూచ్ లిబరేషన్ ఆర్మీ .. పాకిస్తాన్ పై దాడి చేయాలని విజ్ఞప్తి చేసింది. పశ్చిమ సరిహద్దు నుండి మద్దతు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపింది. పాక్‌పై భారత్ నిర్ణయాత్మక చర్య తీసుకుంటే.. పాక్‌పై దాడి చేస్తామని పేర్కొంది.. భారత్ చర్యను మేం స్వాగతిస్తున్నామని.. భారత్‌కు సైనిక శక్తిగా నిలుస్తామని ప్రకటించింది.. పాక్‌ను ఉగ్రవాద దేశంగా గుర్తించాలంటూ కోరింది.పాకిస్తాన్ సైన్యంతో యుద్ధం చేస్తున్న బలూచ్ లిబరేషన్ ఆర్మీ భారతదేశం నుంచి సహాయం కోరుతూ.. ఆదివారం లేఖ రాసింది.. భారతదేశం పాకిస్తాన్ పై దాడి చేయాలని కోరింది. భారతదేశం ఒక అడుగు ముందుకు వేయాలి.. పశ్చిమ దేశాల నుండి దానిని నాశనం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపింది. బలూచ్ లిబరేషన్ ఆర్మీ ఏ దేశానికీ కీలుబొమ్మ కాదని, ప్రాంతీయ సైనిక.. రాజకీయ సమీకరణాలలో నిర్ణయాత్మక పార్టీగా ఎదిగిందని స్పష్టం చేసింది.పాకిస్తాన్ శాంతి ? కాల్పుల విరమణ ప్రకటనలను తప్పుడు ప్రచారం.. మోసంగా అభివర్ణించింది. ఇది పాకిస్తాన్ వ్యూహాత్మక చర్య మాత్రమే అని లేఖలో పేర్కొంది. పాకిస్తాన్ మాటలకు బలైపోవద్దని, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని తాము భారతదేశం, ప్రాంతీయ శక్తులకు విజ్ఞప్తి చేస్తున్నామని కోరింది.. పాకిస్తాన్‌ను ఉగ్రవాద దేశంగా అభివర్ణించిన , పాకిస్తాన్ నిఘా సంస్థ ప్రపంచ ఉగ్రవాదానికి కేంద్రంగా పనిచేస్తుందని పేర్కొంది.ఎలాంటి బాహ్య మద్దతు లేకుండా, బలూచిస్తాన్ గడ్డపై పాకిస్తాన్ లాంటి అణ్వాయుధ శక్తిని అనేక రంగాల్లో ఓడించామని బలూచ్ లిబరేషన్ ఆర్మీ ప్రకటించింది. పాకిస్తాన్‌ను దాని మూలాల నుండి నిర్మూలించడానికి భారతదేశం తమకు రాజకీయ, దౌత్య, సైనిక మద్దతు ఇవ్వాలి. పాకిస్తాన్ ఉన్నంత కాలం ఈ ప్రాంతంలో ఉగ్రవాదం, అస్థిరత కొనసాగుతాయని బిఎల్ఎ తెలిపింది.భారతదేశం పాకిస్తాన్‌ను నాశనం చేయాలని నిర్ణయించుకుంటే, పశ్చిమ సరిహద్దు నుండి సైనిక మద్దతు అందించడానికిసిద్ధంగా ఉందని బలూచ్ లిబరేషన్ ఆర్మీ తెలిపింది. ప్రపంచం ఈ అవకాశాన్ని గుర్తించకపోతే, బలూచ్ ప్రజలు ఈ పోరాటాన్ని స్వయంగా కొనసాగిస్తారని చెప్పింది. స్వతంత్ర బలూచిస్తాన్ మాత్రమే ఈ ప్రాంతంలో శాశ్వత శాంతి, సమతుల్యత, ఉగ్రవాదాన్ని అంతం చేయగలదని పేర్కొంది.

# గతకొన్నేళ్లుగా ఉగ్రవాదం తీరులో మార్పు వచ్చింది

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్'ను విజయవంతంగా చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ త్రివిధ దళాలు మీడియా సమావేశం నిర్వహించి ఆపరేషన్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉగ్రవాదుల స్వభావం మారిపోయిందని ఈ సందర్భంగా లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ అన్నారు. 'గత కొన్నేళ్లుగా ఉగ్రవాదం తీరులో మార్పు వచ్చింది. ఉగ్రవాదులు తమ స్వభావాన్ని మార్చుకున్నారు. అమాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారు. పర్యాటకులు, భక్తులు, యాత్రికులే లక్ష్యంగా దాడులు చేస్తున్నారు' అని రాజీవ్ ఘాయ్ పేర్కొన్నారు. ఆ సమావేశంలో లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ మాట్లాడుతూ ఓ క్రికెట్ స్టోరీ చెప్పారు. మన ఎయిర్ ఫీల్డ్‌లను, లాజిస్టిక్స్‌ను టార్గెట్ చేయడం చాలా కఠినమైన అంశమన్నారు. ఆ అంశాన్ని ఆయన వివరిస్తూ ఓ క్రికెట్ సంఘటన గుర్తు చేశారు. అయితే ఇవాళ క్రికెటర్ విరాట్ కోహ్లీ టెస్టుల నుంచి రిటైర్ అయ్యారని, అతను తనకు ఫెవరేట్ క్రికెటర్ అని తెలిపారు. ఇక 1970 దశకంలో యాషెస్ సిరీస్ ఒకటి జరిగిందని, ఆస్ట్రేలియాకు చెందిన ఇద్దరు బౌలర్లు ఇంగ్లండ్ బ్యాటర్లను ముచ్చమటలు పట్టించారన్నారు. ఇంగ్లండ్ బ్యాటింగ్ లైనప్‌ను ఆస్ట్రేలియా బౌలర్లు జెఫ్ థాంప్సన్, డెన్నిస్ లిల్లీలు కూల్చేశారన్నారు. ఆ సమయంలో ఆస్ట్రేలియాలో ఓ నానుడి వచ్చిందని, యాషెస్ టు యాసెస్, డస్ట్ టు డస్ట్, ఇఫ్ థామో డోంట్ గెట్ యా, లిల్లీ మస్ట్ అన్న ప్రావర్బ్ పుట్టింద న్నారు. అంటే ఒకవేళ జెఫ్ థాంప్సన్‌ను తప్పించుకున్నా.. డెన్నిస్ లిల్లీకి బ్యాటర్ చిక్కాల్సిందే అన్న రీతిలో ఆ స్టేట్మెంట్ ఉంది.



ఈ అంశాన్ని పరిశీలిస్తే, నేను చెప్పేది మీకు అర్థం అవుతుందని, ఒకవేళ అన్ని పొరలు దాటినా.. ఈ వ్యవస్థలోని ఏదో ఒక దగ్గర గట్టి ప్రతిఘటన తప్పదని పాకిస్థాన్‌కు తనదైన స్టయిల్‌లో ఘాయ్ హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ గురించి ఇవాళ త్రివిధ దళాలు మీడియా సమావేశం నిర్వహించాయి. మూడు దళాలకు చెందిన డీజీఎంవోలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్రవాద మౌళిక సదుపాయాలు, ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ఫైట్ చేసినట్లు తెలిపారు. ఉగ్రవాదులను టార్గెట్ చేసిన సమయంలో పాకిస్థాన్ మిలిటరీ జోక్యం చేసుకున్నదని, ఉగ్రవాదులకు అనుకూలంగా వ్యతిరేకించిందని, అందుకే తాము రెస్పాండ్ అయినట్లు వారు వివరించారు.

# ఏజెన్సీలో గిరిజనులకే వంద శాతం ఉద్యోగాలు కల్పిస్తాం

-మొదటిపేజీ తరువాయి

1986లో వచ్చిన జీవో ప్రకారం ఏజెన్సీలో స్థానిక గిరిజనులకు టీచర్ పోస్టుల్లో నూరు శాతం రిజర్వేషన్లు తెచ్చామని, దీనిపై న్యాయపరమైన చిక్కులు రావడంతో మళ్లీ పెరిగిన మహిళా రిజర్వేషన్ శాతాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని 2000లో జీవో 3 తెచ్చామన్నారు. దీని అమలు ద్వారా 4,626 టీచర్ ఉద్యోగాలు ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులకు దక్కాయన్నారు. అయితే జీవో 3పై 2002లో కొందరు కోర్టును ఆశ్రయించగా.. వివిధ స్థాయిల్లో విచారణ అనంతరం 2020లో ఆ ఉత్తర్వులను సుప్రీంకోర్టు రద్దు చేసిందని సీఎం పేర్కొన్నారు. అయితే గత ప్రభుత్వం దీనిపై సమీక్ష పిటిషన్ వేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించిందన్నారు. దీంతో సమీక్ష పిటిషన్‌ను కూడా సుప్రీంకోర్టు కొట్టివేసిందన్నారు. దీని వలన గిరిజనులు జీవో 3 లబ్ధిని కోల్పోయారని సీఎం తెలిపారు.

**చట్టపరమైన అడ్డంకులపై అధ్యయనం**

జీవో 3 పునరుద్ధరణ లేదా అదే తరహా న్యాయం చేస్తామని చంద్రబాబు ఎన్నికల సమయంలో గిరిజనులకు హామీ ఇచ్చారు. ఆ మేరకు సమీక్షలో భాగంగా ఏజెన్సీలో ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానిక గిరిజనులకు వంద శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉన్న అవకాశాలు, చట్టపరంగా ఉన్న వివిధ అనుకూలతలు, అడ్డంకుల గురించి చర్చించారు. జీవో 3 పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలపై గిరిజనులు, సంఘాల నుంచి అభిప్రాయాలు తీసుకోవాలని సీఎం అధికారులకు సూచించారు. గిరిజనులకు తిరిగి ఆ లబ్ధిని అందించేందుకు అవకాశాలు పరిశీలించాలన్నారు. న్యాయపరమైన అంశాలు, సుప్రీంకోర్టు తీర్పు, గిరిజన హక్కుల పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలను అధ్యయనం చేయాలని సూచించారు.




**సీఎం ముందు 3 ఆప్షన్లు**

జీవో 3 పునరుద్ధరణపై ప్రస్తుతమున్న మూడు అవకాశాల గురించి అధికారులు సీఎంకు వివరించారు. మొదటి ఆప్షన్‌గా ఏజెన్సీ ప్రాంతాల్లో వంద శాతం రిజర్వేషన్లు స్థానిక గిరిజనులకు కల్పించడం, రెండో ఆప్షన్‌గా స్థానిక గిరిజనులకు వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వడం, మూడో ఆప్షన్‌గా సుప్రీంకోర్టు సూచించినట్లు 50 శాతం మించకుండా స్థానిక గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించి వారి హక్కులను పరిరక్షించడం వంటి అవకాశాలను చంద్రబాబు దృష్టికి తెచ్చారు. దీనిపై సీఎం మాట్లాడుతూ గిరిజనుల హక్కులకు కట్టుబడి ఉన్నామని, ఎన్నికల సమయంలో చెప్పినట్లు జీవో 3 పునరుద్ధరించడం లేదా అదే స్థాయిలో గిరిజనులకు న్యాయం చేయడానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఈ విషయంలో జాతీయస్థాయిలో రాజ్యాంగ, న్యాయ నిపుణులతో కూడా సంప్రదింపులు జరపాలన్నారు. గిరిజనుల జీవన ప్రమాణాలు పెంచేందుకు విద్య,వైద్య సదుపాయాలు కల్పిస్తూ.. ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. వారికి న్యాయం చేసేందుకు ఉన్న ఏ ఒక్క అవకాశాన్ని వదులుకునే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు..



# రాజీవ్ నగర్‌లో... భయం భయం

- చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా రాజీవ్ నగర్
- హత్యలు.. దోపిడీలతో హడలిపోతున్న స్థానికులు
- గంజాయి, బంగాకు, మద్యం మత్తులో వీధుల్లో బైక్ రైడింగ్ చేస్తూ హడలెత్తేస్తున్న యువకులు
- అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ గృహాలే అసాంఘిక కార్య క్రమాలకు ఆవాస కేంద్రాలు
- తాజాగా నిన్నటి రాత్రి 1 గంట సమయం)లో రాజీవ్ నగర్ పురవీధుల్లో యువకుడి కోసం పోలీసులు పరుగులు
- ఎట్టి కేలకు పట్టుకొని యువకుడిని తమ వెంట తీసుకు వెళ్లిన పోలీసులు.
- సంఘటన చూసి బిత్తర పోయిన స్థానిక ప్రజలు

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పట్టణ శివారులోని రాజీవ్ నగర్ కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది. నిత్యం ఏదో ఒక అల జడితో ఈ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇక్కడ జరిగే అసాంఘిక కార్యకలాపాలను నివారించేందుకు పోలీస్ శాఖ నిర్వహిస్తున్న డ్రోన్ విధానం కూడా పూర్తి స్థాయిలో ఈ సంఘటనలను నివారించలేకపోతోంది. తద్వారా ఇక్కడ నివసిస్తున్న ప్రజలు క్షణక్షణం భయం భయం అన్న తరహాలో జీవనం సాగిస్తున్నారు.**

స్వర్ణసాగరం శ్రీకాళహస్తి :

చట్ట వ్యతిరేక కార్యపలాపాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు స్థానిక పోలీసుల సైతం హెచ్చరింపులు జారీ చేసినప్పటికీ అవి క్షేత్రస్థాయిలో కార్యరూపం దాల్చడం లేదు. పట్టణ శివారు ప్రాంతాలలో పోలీసుల మొక్కుబడి తనిఖీలు అసాంఘిక శక్తులను అడ్డుకోలేకపోతున్నాయి. శ్రీకాళహస్తి పట్టణ శివారు ప్రాంతమైన రాజీవ్ నగర్ హత్యలు, దోపిడీలు, అక్రమాలతో స్థానికుల గుండెల్లో రైళ్లు పరిగెంచేలా చేస్తున్నాయి. పట్టణానికి సుదూర ప్రాంతం కావడం. వేలాదిగా నిరుపయోగంగా ఉన్న ఇందిరమ్మ, వైఎస్ జగనన్న గృహాలనే తమ అసాంఘిక కార్యకలాపాలకు ఆవాసాలుగా మార్చుకొని కొందరు చట్ట వ్యతిరేక పనులకు పాల్పడుతున్నారు.

**హత్యలు, దోపిడీలతో హడలు**

ఈ ప్రాంతంలో పదుల సంఖ్యలో నివాస గృహాలలో దుండగులు దోపిడీలకు పాల్పడి విలువైన వస్తువులు, ద్విచక్ర వాహనాలు, బంగారు ఆభరణాలు సైతం దోచుకెళ్ళిన సంఘటనలు ఉన్నాయి. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడల్లా బాధిత కుటుంబాలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు ఇవ్వడం తప్ప రికవరీ పొందిన దాఖలాలు ఏమాత్రం లేవు. అంతేకాదు ఈ ప్రాంతంలో హత్య సంఘటనలు కూడా స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇటీవల భార్యాభర్తల చిన్నపాటి గొడవల నేపథ్యంలో భర్తను హతమార్చిన సంఘటన, అసంపూర్తిగా ఉన్న ఇంట్లో ఓ వ్యక్తిని చంపి పూడ్చిపెట్టిన సంఘటనలతో ఈ ప్రాంత ప్రజలు మరింత బీతిళ్ళుతున్నారు.

**మద్యం మత్తులో యువత బీభత్సం**

ఈ ప్రాంతంలో ఇటీవల ఏర్పాటు చేసిన మద్యం దుకాణంతో ఇలాంటి సంఘటనలు మరింత ఉధృతంగా మారాయి. ప్రస్తుతం వేసవి సెలవులు కావడంతో మైనారిటీ కూడా తీరని 14 ఏళ్ల యువకులు సైతం బృందాలుగా ఇక్కడికి వచ్చి మద్యం దుకాణంలో మద్యం కొనుగోలు చేసి ఖాళీగా ఉన్న ఇందిరమ్మ గృహాలలో మద్యం, గంజాయి లాంటి మత్తు పదార్థాలు సేవిస్తూ, స్థానిక పురవీధుల్లో స్పోర్ట్స్ బైక్ లతో రైసింగ్లకు పాల్పడుతున్నారు. అర్ధరాత్రి సమయాల లోనూ వీధుల్లో వీరు చేస్తున్న హడావిడి చూసి మహిళలు బయటకు వచ్చేందుకు కూడా సాహసం చేయలేకపోతున్నారు. ఇలా చేయవద్దని అడిగిన స్థానికులపై మద్యం మత్తులో ఉన్న యువకులు దాడులకు తెగబడుతున్నారు. ఈ సంఘటనలపై నిఘా ఉంచాల్సిన నిఘా వర్గాలు సైతం మొక్కుబడి తనిఖీలు చేపట్టడంతో వీరి ఆగడాలు శృతిమించి పోతున్నాయి. అప్పుడప్పుడు పట్టణ పోలీసులు డ్రోన్లు ఉపయోగించి ఆకతాయిలను పట్టుకుంటున్నప్పటికీ అవి ఆశించిన ఫలితాలు రావడం లేదు.





**యువకుడి కోసం పోలీసుల పరుగులు**

ఇప్పటికే పలు సంఘటనలతో బెంబేలెత్తుతున్న రాజీవ్ నగర్ ప్రజలు ఆదివారం రాత్రి ఒంటిగంట సమయంలో జరిగిన సంఘటనతో మరింత భయభ్రాంతులకు లోనవుతున్నారు. రాత్రి ఒంటిగంట సమయంలో స్థానికలంతా గాఢ నిద్రలో ఉండగా ఒకసారిగా భీకర శబ్దాలతో కొందరు పుర వీధుల్లో పరుగులు పెట్టారు. ఏం జరిగిందని బయటకు వచ్చిన ప్రజలు అక్కడ జరుగుతున్న సంఘటన చూసి ఏం జరిగిందో అర్థం కాక ఆశ్చర్యానికి లోనయ్యారు. తీరా అర్ధగంట సమయానికి మారు దుస్తుల్లో ఉన్న ఐదు మంది పోలీసులు ఓ యువకుడికి బేడీలు వేసి కొట్టుకుంటూ తీసుకువెళ్లడం చూసి అవాక్కయ్యారు. ఏం జరిగిందని పోలీసులను అడిగే ప్రయత్నం చేసినా వారు సమాధానం చెప్పేందుకు నిరాకరించుతూ వెళ్లిపోవడం కొసమెరుపు. ఇలా వరుస భయానక సంఘటనలతో రాజీవ్ నగర్‌లో నివాసం ఉంటున్న ప్రజలు నిత్యం భయానక వాతావరణంలో జీవనాన్ని సాగిస్తున్నారు. ఇప్పటికైనా నిఘా వర్గాలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని ఎలా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# మద్యం కుంభకోణంలో తవ్వేకొద్ది విస్తుపోయే నిజాలు

**నెల్లూరు :** వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పటికే అధికారంలోకి వచ్చిన వెంటనే సిఐడి ప్రాథమిక స్థాయి విచారణ చేపట్టింది. అటు తరువాత ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ఏర్పాటయింది. విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి దర్యాప్తు బృందం విచారణను కొనసాగించింది. దాదాపు 3,500 కోట్ల రూపాయల కుంభకోణం జరిగినట్లు ప్రాథమిక నిర్ధారణకు వచ్చింది. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నాసిరకం మద్యంతో చాలామంది అనారోగ్యానికి గురైనట్లు నిపుణుల కమిటీ సంచలన నివేదిక ఇచ్చింది. కాలేయంతో పాటు నాడీ సంబంధిత వ్యాధులు భారీగా పెరిగాయని స్పష్టం చేసింది. అయితే ఇప్పటికే మద్యం కుంభకోణంలో మనీ ల్యాండరింగ్ జరిగిందన్న ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో.. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ఈడి ఎంట్రీ ఇచ్చింది. సిట్ దర్యాప్తు నివేదిక అనుగుణంగా విచారణ చేపట్టేందుకు సిద్ధపడినట్లు తెలుస్తోంది.మద్యం కుంభకోణం పై ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ కొనసాగుతోంది. అదే సమయంలో నిపుణుల కమిటీ సైతం అప్పటి మద్యంతో జరిగిన అనారోగ్య అనర్థాలను గుర్తించే పనిలో పడింది. అయితే నిపుణుల విచారణలో సంచలన అంశాలు బయటపడ్డాయి. 2019 నూతన మద్యం పాలసీ అందుబాటులోకి వచ్చిన తరువాత రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మద్యం దుకాణాలు ఏర్పాటయ్యాయి. అయితే ఈ దుకాణాల్లో లభించిన మద్యం తాగిన వారిలో కాలేయవ్యాధులు రెట్టింపు అయ్యాయి. సాధారణంగా మద్యం తాగితే కాలేయ వ్యాధులు సంక్రమిస్తుంటాయి. 2014 నుంచి 2019 మధ్య 14 వేల వరకు ఉన్న మద్యపాన సంబంధిత కాలేయ వ్యాధులు.. 2019 తర్వాత రెట్టింపు అయ్యాయి. రికార్డు స్థాయిలో 29,369 కి పెరిగాయి. ఐదేళ్లతో పోలిస్తే ఏకంగా 100% రుగ్మతలు పెరిగాయి. నాడీ సంబంధిత వ్యాధుల పరిస్థితి కూడా అలానే ఉంది. ఏకంగా నాడీ వ్యాధులు 892 శాతానికి పెరగడం ఆందోళన కలిగిస్తోంది. మద్యం తాగిన వారిలో 2014 నుంచి 2019 మధ్య నాడి సంబంధిత వ్యాధిగ్రస్తులు 1276 మంది ఉంటే.. 2019 తర్వాత ఆ సంఖ్య 12,663 కు చేరడం విస్మయ పరుస్తోంది.కిడ్నీ వ్యాధులు, మానసిక రుగ్మతలకు అప్పటి

## అత్యవసర పనులూ నాణ్యతగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్, కడా కమీషనర్ రాంసుందర్ రెడ్డి, ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావు తో పాటు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. గుర్రపుడెక్క, తూటికాడ వంటి వాటి తొలగింపుకోసం, మందుల పిచికారీకి డ్రోన్లు సైతం వినియోగించుకోవాలని సూచించారాయన. అవసరమైన చోట్ల 7 రోజుల వ్యవధితో షార్ట్ టెండర్లు పిలవడానికి అనుమతిచ్చిందని, నిర్వహణ మరియు మరమ్మత్తు పనులను చేపట్టడం యొక్క ప్రధాన లక్ష్యం, 2025 ఖరీఫ్ ప్రారంభానికి ముందు నీటిపారుదల వ్యవస్దలను సాధారణ స్దితికి తీసుకురావడం అని ఆయన అధికారులకు సూచించారు. గేట్లు, షట్టర్లు, వంటి మెకానికల్ పనులను తప్పనిసరిగా అసిస్టెంట్ ఇంజనీర్ పరిశీలించి, సక్రమంగా పనిచేసే స్దితిలో ఉన్నాయనే ధ్రువీకరణ పత్రాన్ని, చీఫ్ ఇంజనీర్ కు ఇవ్వాలని ఆదేశించారు. సాగు నీటి సంఘాలు ఆధ్వర్యంలో, వారి పరిధిలోని పనులను, మే నెలాఖరుకు పూర్తిచేయాలి.ఇలా పనులను సకాలంలో పూర్తిచేయడానికి చీఫ్ ఇంజనీర్లు, సూపరిండెంట్ ఇంజనీర్లు నిరంతరంగా పర్యవేక్షణ చేయాలన్నారు. ఎట్టి పరిస్దితుల్లోనూ అన్ని పనులూ, సీజన్ మొదలయ్యే నాటికి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించిన మంత్రి నిమ్మల రామానాయుడు, గతంలో మాదిరిగా కాకుండా మే చివరి నాటికి, అన్ని అత్యవసర పనులు, నాణ్యత తో పూర్తి చేయాలని ఆదేశించారు.

## నర్సుల సేవలు అమోఘం

-మొదటిపేజీ తరువాయి

ఉన్న సమయంలో అక్కడ నర్సులు చేసిన సేవలు చూసినప్పుడు మరోసారి మీ కష్టం గుర్తుకువచ్చింది. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మిమ్మల్ని కలిసే అవకాశం రావడం ఆనందాన్నిచ్చిందని పేర్కొన్నారు.

## ప్రతి ఏటా నర్సులకు అవార్డులు

**అమరావతి :** ప్రతి ఏటా నర్సులకు అవార్డులు ఇస్తామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని సోమవారం తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ నర్సెస్, మిడ్‌వైవ్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నర్సింగ్ వృత్తి చాలా పవిత్రమైందని, సేవా భావంతో పనిచేస్తేనే ఆ వత్తికి న్యాయం చేయగలరని అని అన్నారు. దేశ రక్షణకు సరిహద్దుల్లో సైనికులు ఏవిధంగా పాటుపడతారో నర్సులు కూడా ప్రజల ఆరోగ్యాన్ని రక్షించేందుకు తమ సేవలను ఆవిధంగానే అందిస్తున్నారన్నారు. వైద్య రంగంలో పనిచేస్తున్నవారు సైనికులుకన్నా తక్కువేమీ కాదన్నారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కరోనా సమయంలో వీరు అందించిన సేవలు ప్రతి ఒక్కరూ గుర్తించుకున్నారన్నారు. రోగులకు చిరునవ్వుతో సేవలందించి వారిని చిరునవ్వుతో ఇంటికి పంపించేలా పనిచేయాలన్నారు. తమ పవిత్ర వత్తికి న్యాయం చేస్తున్నామా లేదా అనేది ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. హక్కుల గురించి మాట్లాడుతున్నపుడు బాధ్యతలను కూడా మర్చిపోకూడదన్నారు. ప్రజలకు మేం జవాబుదారీ కాబట్టి బాధ్యతల నిర్వహణపై ప్రతి ఒక్కరినీ ప్రశ్నిస్తామని, మానవతా దక్పథంతో కూడా ఆలోచిస్తామన్నారు. నేను బాధ్యతల గురించి మాట్లాడితే నన్నే ప్రశ్నిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో 5,300 నర్సింగ్ ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చిన రోగులను నవ్వుతూ ఆహ్వానించి, వైద్యం అందించి, సంతోషంగా పంపించాల్సిన అవసరం ఉందన్నారు. మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ డీ.ఎస్.వీ.ఎల్. నర్సింహమ్ మాట్లాడుతూ నర్సుల ఉద్యోగ అవకాశాల్లో మెరుగుదల కోసం విదేశీ భాషల్లో శిక్షణను అందించనున్నామన్నారు. దీనివల్ల గ్లోబల్ గా మన వాళ్లు నర్సుల పోస్టులను అందుకోగలరన్నారు.

**అవార్డులు వీరికే..**

రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ నుండి అవార్డుల్ని అందుకున్నవారిలో విశాఖపట్నం ప్రభుత్వ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. సత్యవల్లి, విశాఖపట్నం అమెరికన్ ఎన్ఆర్ఐ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ సిబా ఫ్రాన్సిస్, రేణిగుంట పిహెచ్‌సి ఎంపిహెచ్‌డబ్ల్యు పి. రోహిణి, జంగారెడ్డిగూడెం ఎన్ఎంఎన్ ఏరియా ఆసుపత్రి స్టాఫ్ నర్సు మేడిడి నిరీక్షణ కుమారి, తిరుపతి పద్మావతి నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ బి. గంగాభవాని ఉన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ (అకడమిక్) డాక్టర్ రఘునందనరావు, ఆంధ్రప్రదేశ్ నర్సెస్ అండ్ మిడ్ వైవ్స్ కౌన్సిల్ రిజిస్ట్రార్ కే. సుశీల, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డీ. వెంకటేశ్వరరావు, ట్రైన్డ్ నర్సెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మాజీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జెనీ కెంప్, డిప్యూటీ డైరెక్టర్ (నర్సింగ్) ఎస్. జ్యోతి, నర్సింగ్ కళాశాలల విద్యార్థినులు తదితరలు పాల్గొన్నారు.

## రాజకీయాలకు గల్లా ఫ్యామిలీ దూరమేనా



**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ లో గల్లా కుటుంబం రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకున్నట్లే కనిపిస్తుంది. ఇక ఆ కుటుంబం నుంచి రాజకీయాల్లో యాక్టివ్ అయ్యే వారు కూడా కనిపించడం లేదు. గల్లా అరుణ కుమారి వృద్ధాప్యంతో ఆమె రాజకీయాల నుంచి తప్పుకున్నారు. ఇక ఆమె కుమారుడు గల్లా జయదేవ్ కూడా గతంలో గుంటూరు ఎంపీగా రెండు సార్లు గెలిచి తర్వాత 2024 ఎన్నికలకు ముందు తాను రాజకీయాలకు కొంతకాలం విరామం ఇస్తున్నట్లు ప్రకటించారు. 2024 జరిగిన ఎన్నికల్లోనూ కూటమికి వీచిన బలమైన గాలిలో గల్లా జయదేవ్ ఖచ్చితంగా విజయం సాధించే వారు. మరోసారి పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యేవారు. అంతా బాగుంటే కేంద్ర మంత్రిగా కూడా అయ్యేవారు. కానీ తనంతట తానే తప్పుకోవడంతో ఆయన స్థానంలో గుంటూరు ఎంపీగా పోటీ చేసి గెలిచిన పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్రమంత్రి అయ్యారు.2024 ఎన్నికలకు ముందు గల్లా జయదేవ్ రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు చెప్పారు. అయితే కొద్దికాలమేనని, తాను మళ్లీ రాజకీయాల్లో యాక్టివ్ అవుతానని ఆయన తెలిపారు. వ్యాపారాలను గాడినపెట్టేందుకు వాటిని విస్తరించేందుకే గల్లా జయదేవ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు రాజకీయాల్లో ఉండి వ్యాపారాలు చూసుకోవడం కష్టమని భావించి ఆయన వ్యాపారాలకే ప్రాధాన్యత ఇచ్చారు. రాజకీయాల్లోకి ఎప్పుడైనా మళ్లీ ఎంట్రీ ఇవ్వవచ్చని, వ్యాపారాలు ఒకసారి దెబ్బతింటే అన్ని రకాలుగా కోలుకోలేకుండా పోతామని ఆయన అంచనా వేసి ఈనిర్ణయం తీసుకున్నారు. ఆయన నిర్ణయంలో వాస్తవాలు చాలా ఉన్నాయనే అనుకోవాలి.కానీ ఇప్పుడు రాజకీయాల్లోకి వచ్చినా ఆయన పోటీచేయడానికి ఎక్కడా ఖాళీలేదు. గుంటూరు నియోజకవర్గానికి టీడీపీ నేతగా పెమ్మసాని చంద్రశేఖర్ వచ్చారు. ఆయన కూడా వ్యాపారవేత్త. ఎంపీలలోనే అత్యంత సంపన్నుడు కూడా. గుంటూరు జిల్లాకు స్థానికుడు. ఆర్థికంగా బలవంతుడు. ఇక గుంటూరు నియోజకవర్గం మాత్రం గల్లా జయదేవ్ చేతుల్లోకి మళ్లీ రాదన్నది కూడా అంతే వాస్తవం. పెమ్మసానిని కాదని గల్లా జయదేవ్ కు భవిష్యత్ లో తెలుగుదేశం పార్టీ టిక్కెట్ ఇచ్చే అవకాశం అస్సలు ఉండదు. అందుకే ఇక గుంటూరు నియోజకవర్గం గల్లా రాజకీయ డైరీ నుంచి కొట్టి వేయక తప్పదని ఆయనకు అర్థమయింది. అందుకే రాజకీయాలకు దూరంగా ఉన్నారు.పరిస్థితుల్లో గల్లా జయదేవ్ కు 2029 ఎన్నికల్లో ఏ నియోజకవర్గం ఖాళీ లేదు. కూటమి పార్టీలు మళ్లీ వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశముండటంతో అన్ని ప్రధానమైన పార్లమెంటు నియోజకవర్గాల్లోనూ ఆ పార్టీలకు చెందిన నేతలున్నారు. ఇక శాసనసభకు పోటీ చేసే ఆలోచన లేదు. వారి కుటుంబానికి అడ్డాగా ఉన్న చంద్రగిరి నియోజకవర్గంలో కూడా ఇప్పుడు పులవర్తి నాని ఉన్నారు. పైగా శాసనసభకు పోటీ చేసే ఆలోచనలో గల్లా జయదేవ్ లేరు. ఇక ఏదైనా ఛాన్స్ ఉంటే రాజ్యసభకు మాత్రమే ఆయన వెళ్లాల్సి ఉంటుంది. సామాజికవర్గం పరంగా చూసినా ఇప్పట్లో ఆఅవకాశం లేదన్నది కూడా అంతే నిజం. అందుకే గల్లా కుటుంబానికి రాజకీయానికి దాదాపుగా దూరమయినట్లేనన్నది రాజకీయ విశ్లేషకుల అంచనా.

# “కోడూరు మేజర్ పంచాయతీలో టిడిపి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయాలి

## ఎమ్మెల్యే సోమిరెడ్డికి కార్యకర్తలవిజ్ఞప్తి

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరంమే12

మండలంలోని మేజర్ పంచాయితీ కోడూరు గ్రామంలో టిడిపి కార్యకర్తలు అభిమానులతో ప్రత్యేక అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేయాలని పలువురు కార్యకర్తలు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కి విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతటిడిపి కార్యకర్తల్లో అభిప్రాయ బేధాల కారణంగా నైరాస్యం చోటు చేసుకోవడం గమనార్హంప్రస్తుతం ఇవి పెద్దవి కాకుండా చూచుకోవలసిన బాధ్యత ఎమ్మెల్యే పై ఉంది. వైసీపీని ఎదిరించి గతశాసనసభ ఎన్నికల్లో ఈ పంచాయితీలో సోమిరెడ్డి కి అధిక మెజారిటీ తీసుకురావడం జరిగింది. ప్రధానంగా బీసీ జనాభా అధికంగా ఉన్న ఈ పంచాయతీలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి వారి వారి అభిప్రాయాలు తెలుసుకునే క్రమంలో అభిప్రాయ బేధాలు తొలగించేందుకు శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టాలని పలువురు కార్యకర్తలు స్వర్ణ సాగరం దృష్టికి తెచ్చారు రాబోవు పంచాయితీ ఎన్నికలకు పార్టీ మరింత పటిష్ట పరిచేందుకు దోహదపడగల దన్న అభిప్రాయాన్ని పలువురు వ్యక్త పరుస్తున్నారు

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శి కటికల వెంకటరత్నం అధ్యక్షతన నిరసన కార్యక్రమం...

### మహిళా లోకం సిగ్గుపడేలా పోలీసుల తీరుఅక్రమ కేసులతో భయపెట్టాలని చూస్తున్న ప్రభుత్వం

### మాజీ మంత్రి విడదల రజిని పట్ల సీఐ ప్రవర్తన దుర్మార్గయమహిళలపై దౌర్జన్యాలకు సీఎం బాధ్యత వహించాలి.

కనిగిరి స్వర్ణ సాగరం మే 12

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి సూచనల మేరకు,కనిగిరి వైయస్ఆర్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకు నియోజకవర్గం వైసీపీ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రంలో మహిళల పట్ల పోలీసుల తీరును నిరసిస్తూ సోమవారం కనిగిరి ఒంగోలు బస్టాండ్ నందు గల అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జిలు ధరించి ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భం గావైయస్ఆర్ సీపీ రాష్ట్ర ఎస్సీ విభాగం కార్యదర్శి కటికల వెంకటరత్నం మాట్లాడుతూ మహిళల పట్ల కొందరు పోలీసులు ప్రవర్తించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని, గుంటూరు జిల్లా తాడికొండ మండలం కంతేరు గ్రామ ఎంపీటీసీ దళిత మహిళ శ్రీమతి వలపర్ల కల్పనని అర్ధరాత్రి చట్ట వ్యతిరేకమైన చర్యలతో మహిళా అనే గౌరవం లేకుండా,నైటీ మార్చుకొని,చీర కట్టుకుని వస్తానని ప్రాధేయపడినా వినకుండా పోలీసులు అరెస్టు చేయటం దారుమని ప్రశ్నించారు మహిళలపై దౌర్జన్యాలకు సీఎం బాధ్యత వహించాలన్నారు.ఈ సందర్భంగా మహిళా నేతలు పులి శాంతి,తమ్మినేని సుజాత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి వైయస్ఆర్ సీపీ నేతలు ,మహిళపై పోలీసులను ఉసిగొల్పుతున్నారని దుయ్యాబట్టారు.రాష్ట్రంలో మహిళల పట్ల కొందరు పోలీసులు సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహారిస్తున్నారని,అందుకు నిదర్శనమే ఇటీవల రాష్ట్రంలో వైసీపీకి చెందిన మహిళల పట్ల జరిగిన దౌర్జన్యాలను గుర్తు చేశారు.మాజీ మంత్రి విడదల రజిని పట్ల సీఐ సుబ్బనాయుడు ప్రవర్తించిన తీరు అమానుషం, అమానవీయమని మహిళా లోకమే సిగ్గుపడేలా ఉందని ఇది చాలా బాధాకరం అని మండిపడ్డారు.రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.దళిత ఎంపీటీసీ కల్పన, బిసి మాజీ మంత్రి విడదల రజిని విషయంలో పోలీసుల తీరు ఆశ్చర్యానికి గురించేసిందని,కూటమి ప్రభుత్వం పాలన కీచకపర్వాన్ని తలపిస్తోందని, రెడ్ బుక్ రాజ్యాంగం నశించాలని అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్,సూరసాని మోహన్ రెడ్డి,పులి శాంతి,తమ్మినేని సుజాత,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,సిరప గోవర్ధన్ రెడ్డి,దాదిరెడ్డి మాలకొండారెడ్డి,సైకం ఏడుకొండలు రెడ్డి,రాచపూడి మాణిక్యాలరావు,షేక్ జిలాని,యర్రబల్లి దేవరాజు,తాతపూడి నాని, షకీలా,యెహెూశివా, విజయరామరాజు,రహిమాన్,నాని,షద్రక్, నాగూర్ వలి,కంటూ కేశవ పలువురు మహిళలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# పల్లె ప్రజలు సోదర భావంతో మెలగాలి



పెళ్లకూరు స్వర్ణసాగరం మే12.

గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలందరూ ఐకమత్యంతో కలిసిమెలిసి జీవించాలని స్థానిక ఎస్ఐకే నాగరాజు పేర్కొన్నారు. సోమవారం రావులపాడు గ్రామంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రావులపాడు పంచాయతి పరిధిలో గ్రామ ప్రజలకు పలు విషయాలపై అవగాహన కల్పించిన ఆయన చట్టాలపై అవగాహన చేశారు. ప్రభుత్వం ప్రజల వద్దకే పరిపాలన, ప్రజల వద్దకే అధికారులు వెళ్ళి ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి వాటిని పరిష్కరించడానికి, గ్రామాలలో శాంతి భద్రతలను అదుపులో ఉంచడానికి ప్రజలతో ఫ్రెండ్లీ పోలీస్ విధానంతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడానికి ప్రవేశపెట్టిన పోలీస్ శాఖ పల్లెనిద్ర కార్యక్రమం తిరుపతి ఎస్పి హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో రావులపాడు గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ నేరాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం ద్విచక్ర వాహనంపై ప్రయాణించే సమయంలో కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నూతనంగా మోటర్ వాహన చట్టాలను కఠినం చేసిందనీ ప్రజలకు సూచించారు. అనంతరం ఎస్సై ప్రజలకు పోలీసులు అన్ని విధాల అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు కొణిదల బాలచంద్ర నాయుడు, సూళ్లూరుపేట నియోజకవర్గం రైతు విభాగ ఉపాధ్యక్షుడు కె.వి నాయుడు, వెంపటి మహేష్ నాయుడు,య న్ మురళి నాయుడు, అంజూర్ భాస్కర్, పానకం రత్నయ్య, చోడవరం చిన్న గురవయ్య, పల్లెపాకుల వెంకటరత్నం, చిట్టేటి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాణిపాక స్వామివారిని దర్శించుకున్న కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి కె.వి.అరవింద్

కాణిపాకం మే 12 స్వర్ణ సాగరం



గణనాధుని సేవలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి కె.వి అరవింద్.కాణిపాకం శ్రీ వరసిద్ధి స్వామివారిని దర్శించుకున్న కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.వి.అరవింద్ , కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో టెంపుల్స్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, కాణిపాకం ఎస్ఐ, ఐరాల రెవెన్యూ సిబ్బంది, కోర్టు సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# వేసవిలో పిల్లలకు బైబిల్ తరగతుల ప్రారంభించిన దుర్గ బాప్టిస్ట్ చర్చి నూతన కమిటీ పెద్దలు



కనిగిరి స్వర్ణ సాగరం మే 12

కనిగిరి దుర్గ బాప్టిస్ట్ సంఘం నందు ప్రతి సంవత్సరం వేసవిలో జరిగే పిల్లల బైబిల్ తరగతులను దుర్గం బాప్టిస్ట్ సంఘ నూతన కమిటీ పెద్దలు ప్రారంభించారు. ఈ తరగతులు సోమవారం నుండి శనివారం వరకు సంఘంలోని ఆహ్లాదకర వాతావరణంలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే వివిధ అంశాలపై బైబిల్ తరగతులు నిర్వహిస్తారనితెలియజేసారు.ఈ సందర్భంగా కమిటీ పెద్దలు మాట్లాడుతూ బాలుడు నడవవలసిన త్రోవను వానికి చిన్నప్పటినుంచి నేర్పించినట్లయితే వాడు పెద్దవాడు అయిన తర్వాత వాటి నుంచి తొలగి పోవడని, పిల్లల బాల్యము నుండే ఆధ్యాత్మిక విలువలతో కూడిన అంశాలు బోధించుట ద్వారా సంఘమునకు సమాజమునకు వ్యక్తిగతంగా శ్రేయస్కరమైన భవిష్యత్తు ఉంటుందని తెలియజేసినారు. వేసవి దృష్టిలో ఉంచుకొని పిల్లలకు చల్లని పానీయములు అలాగే మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో దుర్గం బాప్టిస్ట్ సంఘము చైర్మన్ గంధం దైవకటాక్షం కార్యదర్శి గాలిమోటు నాగభూషణం కోశాధికారి తాతపూడి ప్రతాప్ కమిటీ పెద్దలు మరియు సలహాదారులు జిఎం విక్టర్ కొంచెం జకరయ్య మరియు సండే స్కూల్ టీచర్ల స్త్రీల సమాజం వారు సంఘ పెద్దలు యవనస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సత్యనారాయణ వ్రతం

కాణిపాకం మే 12 స్వర్ణ సాగరం



వైభవంగా పౌర్ణమి సందర్భంగా సత్యనారాయణ వ్రతం. కాణిపాకం సోమవారం స్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయం మైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వరదరాజ స్వామి వారి ఆలయం నందు పౌర్ణమి సందర్భంగా వైభవంగా సత్యనారాయణ వ్రతం నిర్వహించడం జరిగింది. ఈ వ్రతం నందు భక్తులు పాల్గొని వారి వారి ముక్కులను తీర్చుకున్నారు.

# “ఆర్ఏ డబ్ల్యూ ఈ పి ద్వారా రైతాంగానికి ప్రయోజనాలు “

### మట్టి నమూనాలను ప్రయోగాత్మకంగా అవగాహన కల్పిస్తున్న’

### శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థినిలు’



తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం మే 12

మండలంలోని తోటపల్లి గూడూరు బిట్ వన్ గ్రామాలలో సోమవారం తిరుపతి శ్రీ వెంకటేశ్వర వ్యవసాయవిశ్వవిద్యాలయ విద్యార్థినిలు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై రైతాంగానికి అవగాహన కల్పించారు పొలాలలో మట్టి నమూనాలను సేకరించారు, 15 నుంచి 20 సెంటీమీటర్ల లోతులో500 గ్రాముల మట్టిని సేకరించి పరిశీలన ద్వారా అందులోని పోషక విలువలు ప్రయోగాత్మకంగా తెలుసుకొని తీసుకోవలసిన జాగ్రత్తలు రైతాంగానికి అవగాహన కల్పించారు మట్టిలోని లోపాలు పీహెచ్ స్థాయి తేమ ఇతరపోషక విలువలు తెలుసుకొని ఆయా లోపాలకు ధీటుగాపంటలకు కావలసిన సేంద్రియ రసాయన ఎరువుల ద్వారా పంటలు అధికంగాపండించుకొని ఆర్థికంగా బలపడేందుకు ఉపయోగపడుతుందని వ్యవసాయ కళాశాల విద్యార్థినులు పేర్కొన్నారు. ఈ మట్టి నమూనా కార్యక్రమంలో విద్యార్థినిలు పి భావన జి నిహారిక బి ధరణి

పి దినీషాఎల్ తనూజ పి ధనలక్ష్మి పాల్గొన్నారుకళాశాల విద్యార్థినిలఅవగాహన కార్యక్రమంతమకు ఎంతో ప్రయోజనం చేకూరినట్టు రైతులు తెలిపారు

# “చెత్తకుండీల ద్వారా పారిశుధ్యం మెరుగు”



### పేడూరు సచివాలయంలో గ్రామీణులకు చెత్తకుండీల పంపిణీ సందర్భంగా ‘టిడిపి నేతలు ‘

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం మే 12

రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పంచాయతీలలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు చెత్తకుండీలు ఏర్పాటు చేస్తున్నట్లు టిడిపి నేతలు పేర్కొన్నారు. ఇందులో భాగంగాసోమవారం మండలంలోని పేడూరు సచివాలయంలో గ్రామస్తులకు చెత్తకుండీలు పంపిణీ చేశారు. ఇంటిలో ఉన్న చెత్తను కుండీలలో వేసి పంచాయితీ పారిశుధ్య సిబ్బందికి అందించాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల గ్రామాలలో పారిశుధ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో టిడిపి నేతలు సోమిరెడ్డి

రేవంత్ రెడ్డి గండవరం సోమశేఖర రెడ్డి పంది రాధాకృష్ణయ్య తలారి ఏడుకొండలు నిమ్మల రమేష్ గ్రామీణులకు ఎలసిరి సీనయ్య ఎలసిరి సుకుమార్ సతీష్ శేఖర్ వెంకటేశ్వర్లు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# “కనిపించని కాకాణి”కింకర్తవ్యం ఆలోచనలో

### వైకాపా కార్యకర్తలు నేతలు?



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మే 12

రాష్ట్ర మాజీ మంత్రి సర్వేపల్లి నియోజకవర్గాన్ని రెండుసార్లు సుదీర్ఘంగా పాలించి మూడవసారి ఎంతో నమ్మకం పెట్టుకొని ఓటమి చవిచూచిన కాకాణిగోవర్ధన రెడ్డి సుదీర్ఘకాలంగా కనిపించకపోవడంతో ఆ పార్టీ స్థానిక నేతలు కార్యకర్తలు తమ భవిష్యత్తు కార్యాచరణ పైమల్ల గుల్లాలు పడుతున్నారు.కొందరు నేతలు పైకి గంభీరంగా ఉన్నప్పటికీ లోలోపల మదనపడడం జరుగుతుంది.ఉమ్మడి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షునిగా కార్యకర్తలకు నాయకులకు ఎంతో మనోధైర్యాన్ని కలిగించిన కాకాణిప్రస్తుతం కేసులను ఎదుర్కోలేక అజ్ఞాతంలోకి వెళ్లాడన్న అపఖ్యాతి మూట కట్టుకోవడం పట్ల ఆ పార్టీపై విశ్వాసం పెంచుకున్న నేతలు కార్యకర్తలు రాబోవు కాలంలో తమతమ రాజకీయ ఉనికిపై అంచనా వేసుకోవడం జరుగుతుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ తన జీవితం కార్యకర్తలకు తోడుగా ఉంటుందని అక్రమ పోలీస్ కేసులకు భయపడవద్దనికార్యకర్తలకు నేతలకుభరోసా ఇచ్చిన మాజీ మంత్రిఅజ్ఞాతవాసం అంతు చిక్కడం లేదన్న ఆలోచనలో ఉన్నారు.త్వరలో రాబోవు గ్రామపంచాయతీ ఎన్నికలకు సమర్ధుడైన నేత లేకపోతే ఆ పార్టీమునుగడ ప్రశ్నార్ధకంగా మారే పరిస్థితి ఎదురవుతుంది.

# అన్నదాత సుఖీభవ పథకానికి మార్గదర్శకాలు విడుదల వ్యవసాయ అధికారివెల్లడి

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం మే 12

2025–2026 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్నదాత సుఖీభవ పథకానికి మార్గదర్శకాలు విడుదలైనట్లు తోటపల్లి గూడూరు మండల వ్యవసాయాధికారిణి శిరీషా రాణి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంవత్సరానికి ఒక రైతు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ 14000 మరియు కేంద్ర ప్రభుత్వం తరఫున రూ 6000 చొప్పున మొత్తం 20000 రూపాయలు సాగు ఖర్చుల కొరకు రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో దీనికి సంబంధించిన డేటా వెరిఫికేషన్ ఈనెల 20వ తేదీ వరకు జరుగుతుందని ఆన్లైన్లో 20వ తేదీ వరకు అన్నదాత సుఖీభవ పోర్టల్ లో రైతు సేవా కేంద్రం సహాయకులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు .ఒక సంస్థకు సంబంధించిన భూములకు రాజ్యాంగ పదవులలో ఉన్నవారికి ఉద్యోగస్తులకు రిటైర్మెంట్ అయ్యి 10000 పైన పెన్షన్ తీసుకుంటున్న వారికి ఆదాయపు పన్ను చెల్లించు వారికి డాక్టర్లు ఇంజనీర్లు న్యాయవాదులు చార్టెడ్ అకౌంటెంట్ ఆర్కిటెక్స్ non అగ్రికల్చరల్ ల్యాండ్ హౌస్ సైట్స్ గా కన్వర్ట్ అయిన ఒకవేళ రెవిన్యూ రికార్డ్స్ లో అప్డేట్ అయినా కాకపోయినా ఈ అన్నదాత సుఖీభవ పథకానికి అనర్హులవుతారు అని వ్యవసాయాధికారిని తెలిపారు వ్యవసాయ ఉద్యాన మరియు సెరికల్చర్ లో సాగు భూమి ఉన్న రైతులు ఈ పథకానికి అర్హులవుతారు. ఈ డేటా వెరిఫికేషన్ గ్రామస్థాయిలో వ్యవసాయ మరియు రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ వెరిఫికేషన్ తర్వాత డేటా రివాల్యుయేషన్ అవుతుంది ఫైనల్ లిస్టు మరలా గ్రామస్థాయి రైతుసేవ కేంద్ర సహాయకులకు వస్తుంది వారు ఫేషియల్ ఈ కేవైసీ ద్వారా ఆయా రైతులను మరలా నమోదు చేసినట్లయితే వారు చివరకు అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులవుతారు అని తెలిపారు కావున ప్రతి రైతు తమ ఆధార్ మరియు భూమి వివరాలతో మండల పరిధిలోని రైతు సేవా కేంద్ర సహాయకులను కలిసి తమ వివరములను పరిశీలించుకోవాలి అని తెలియజేశారు.

# మొక్కలను కాపాడితే, మన జీవితాన్ని కాపాడినట్లే -గుడ్ హెల్ప్ చైర్మన్ డాక్టర్ ప్రవీణ్ కుమార్

మొక్కల ఆరోగ్యం రక్షించండి – భవిష్యత్తును సురక్షితం చేసుకోండి



కనిగిరి స్వర్ణ సాగరం మే 12

మొక్కలు మన జీవితంలో అత్యంత కీలకమైన భాగమని అవి మనకు ఆహారం, ఆక్సిజన్, ఔషధాలు, ఇంధనం,నివాసాలు వంటి ఎన్నో అవసరాలను తీరుస్తాయని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్ అన్నారు.అంతర్జాతీయ మొక్కల ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సోమవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో దేవాంగ నగర్ నందు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కల ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల ఆరోగ్యం దెబ్బతింటే, మన ఆహార భద్రత, పర్యావరణ స్థిరత్వం, ఆర్థిక వ్యవస్థలు కూడా దెబ్బతింటాయని తెలిపారు.మొక్కల ఆరోగ్యాన్ని కాపాడటానికి మనందరం కలసి కృషి చేయాలన్నారు.సేంద్రియ వ్యవసాయ విధానాలను ప్రోత్సహించాలని మొక్కల కీటక నివారణలో జాగ్రత్తలు పాటించాలని కొత్త తెగుళ్లపై శాస్త్రీయ పరిశోధనలకు తోడ్పాటు ఇవ్వాలని మొక్కలను రక్షించడంలో ప్రతి ఒక్కరూ తమవంతు పాత్రను పోషించాలని దాని ద్వారా పర్యావరణ పరిరక్షణ,జీవవైవిధ్యాన్ని కాపాడుకోవచ్చునని అవగాహన కలిగించారు.మొక్కల ఆరోగ్యం రక్షించండి %–% భవిష్యత్తును సురక్షితం చేసుకోండి" అనే సందేశాన్ని మనం అందరికి చేరవేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ నాగవేణి,ప్రియాంక, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో బుద్ధ జయంతి




నెల్లూరు స్వర్ణ సాగరం మే 12

బుద్ధ పౌర్ణమి (బుద్ధ జయంతి) సందర్భంగా బుద్ధ భగవానుని స్మరించుకుంటూ గౌతమ బుద్ధుని బోధనలు ప్రధానంగా నైతిక జీవనం, జ్ఞానం మరియు దుఃఖం నుండి విముక్తి పై దృష్టి పెడతాయి అని నెల్లూరు జిల్లా సామాజిక సమరసత వేదిక ఉపాధ్యక్షులు ముప్పిరాల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు సోమవారం నెల్లూరు స్వతంత్ర పార్క్ లోని బుద్ధ విగ్రహంవద్ద ఆయన మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు నాలుగు గొప్ప సత్యాలను బోధించాడు బాధ, బాధకు కారణం, బాధ ముగింపు, మరియు బాధను ముగించే మార్గము. బుద్ధుడు నైతిక జీవనం గడపడం ద్వారా, కోరికలను తగ్గించడం ద్వారా, మరియు ధ్యానం చేయడం ద్వారా దుఃఖం నుండి విముక్తి పొందవచ్చునని నమ్మాడు.

ధ్యానం ద్వారా మనసును ప్రశాంతత పరచుకోవచ్చు దీని ద్వారా స్పష్టమైన ఆలోచన మరియు అవగాహన వస్తాయి. ధ్యానం ద్వారా కోరికలు మరియు దుఃఖం నుండి విముక్తి పొందవచ్చు. అందువల్ల అని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో జిల్లా సంయోజఖ్ కె పోలయ్య, మోవిడి శ్రీనివాసులు, శ్రీనివాసమూర్తి, కృష్ణమూర్తి, రాధాకృష్ణ, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అదనపు వైద్యాధికారి

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 12



బంగారుపాళ్యం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలోని ఐసిటిసీ మరియు ఎన్టిఈపి, హెచ్ఐవి ,ఏయిడ్స్, టీబి,పరీక్ష చికిత్స కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా అదనపు వైద్య అధికారి వెంకట ప్రసాద్ ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హాస్పిటల్ కి వచ్చే రోగుల పట్ల ప్రేమతో వ్యవహరించాలని సేవ దృక్పధం కలిగి ఉండాలని ప్రతి గర్భవతికి హెచ్ఐవి, సీపీలిస్ పరీక్షలు చేయాలని హాస్పిటల్ కి వచ్చే రోగులలో దగ్గు జ్వరము జలుబు నీరసం బరువు తగ్గడం గళ్ళలో రక్తం పడడం వంటి లక్షణాలు ఉంటే విధిగా గల్ల పరిక్ష హెచ్ఐవి పరీక్షలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారిని డాక్టర్ శిరీష,డియండిఓ శంకర్,ఎస్టిఎల్ఎస్ ప్రకాష్, ల్యాబ్ టెక్నీషియం భువన, జయచంద్ర,సద్దాం, ద్రాక్షయాణి తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్ కరుణాకర్ గౌడ్ ఆధ్వర్యంలో జవాన్ మురళి నాయక్ కు ఘనంగా నివాళులు






గుడిబండ స్వర్ణ సాగరం మే 12

గుడిబండ గ్రామంలో ప్రధాన కూడలిలో నేడు స్థానిక సర్పంచ్ జి బి కరుణాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కరుణాకర్ గౌడ్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ లో భాగంగా భారతదేశ రక్షణ కోసం ఉగ్రదాడిలో పోరాడి అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పెనుకొండ నియోజకవర్గం,గోరంట్ల మండల పరిధిలోని గడ్డం తాండ పంచాయతీ కల్లితాండ గ్రామంలో జ్యోతిబాయ్ మరియు శ్రీరాములు నాయక్ గారి దంపతుల ఏకైక కుమారుడు మురళి నాయక్, దేశ ప్రజల రక్షణ కోసం,సైన్యంలో చేరి దేశ సేవ చేస్తున్న తరుణంలో గత నెల జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం ఆనంతనాగ్ జిల్లా పహాల్గంలో ఉగ్రవాదుకు మతం పేరుతో కాల్పులు జరిపి 26 మంది భారత పౌరులను పొట్టన పెట్టుకున్న విషయం తెలిసిందే ఆ ఘటనలు ధీటుగా బధులివాలన్న సంకల్పంతో భారత ప్రభుత్వం ఆపరేషన్ సిందుర్ అనే యుద్ధ ప్రణాళిక రచించి దానిని ఈ నెల 7వ తేదినుండి భారీగా అమలు చేస్తోంది అందులో భాగంగా పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ భూభాగంలో చొచ్చుకుని పోయి ఆ సరిహద్దుల్లో పాక్ ఉగ్రవాదులకు మన భారత సైనికులకు నడుమ బికార పోరు సాగింది.ఆ పోరులో పాక్ కు సంబంధించిన 100 మంది ఉగ్రవాదులు భారత సైన్యం చేతిలో అంతం అయ్యారు. పాక్ ఉగ్రవాదులు ప్రతీకారంగా జరిగిన మరో దాడిలో మన భారత సైనికుడు మురళీ నాయక్ తీవ్రంగా పోరాడి ఉగ్రవాదుల పేల్చిన గుండులకు మురళీ నాయక్ అక్కడికక్కడే వీరమరణం పొంధాడు అమరుడైన మురళీ నాయక్ పవిత్రమైన ఆత్మకు శాంతి కలగాలని నేడు గుడిబండ పురవిదుల గుండా ర్యాలీ నిర్వహించి వైస్సార్ విగ్రహం దగ్గర మౌనం పాటిస్తూ ఘనంగా నివాళులు అర్పించారు. అదే విధంగా వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు మరియు వారి కుటుంబాన్ని కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని అదే విధంగా వారి కుటుంబ సభ్యులకు ఆ బాదను ఓర్చుకునే మనోధైర్యం ప్రసాదించాలని బుద్ధ భగవానుడిని వేడుకున్నారు. మరి ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో గుడిబండ మేజర్ సర్పంచ్ జీబి కరుణాకర్ గౌడ్, సీసీ గిరి సర్పంచ్ డి ఎల్ గౌడ, సీనియర్ జర్నలిస్ట్ బిహెచ్ రాయుడు, ఎంపిటిసి జి జి శశిధర్, మాజీ ఎంపీపీ నరసింహప్ప, వెలుగు ఏసీ ఎస్ ఆర్ నాగరాజు, వీఆర్ఏ నరసింహామూర్తి, శంకర్గల్లు నాయుడు, రాష్ట్ర ఎస్టీ సెల్ గిరిధర్,యువ నాయకుడు పి ఎన్ మంజు,హైకోర్టు అడ్వకేట్ నాగరాజ్ దళిత నాయకులు బసవరాజు,లక్ష్మణ,నరసయ్య, ఏం అర్ పి ఎస్ నాయకులు పి రవి,నటరాజ్, సతీష్ తిప్పా,తిప్పేష్ మరియు మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యమైన భక్తులకు దర్శనం అందుబాటులో కలదు



ఆలయ ఈవో పెంచల కిషోర్

కాణిపాకం మే 12 స్వర్ణ సాగరం

సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం అందుబాటులో కలదు ఆలయ ఈవో పెంచల కిషోర్. కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానము నందు ప్రస్తుతము ఉచిత దర్శనము, శీఘ్ర దర్శనము 100 రూపాయలు, అతి శీఘ్రదర్శనము 150 రూపాయలు, వంటి మూడు క్యూ లైన్లు నందు భక్తులకు దైవదర్శనము అందుబాటులో కలదు. దర్శన టికెట్లు పెంపుదల లేక ప్రత్యేకంగా వీఐపీ టికెట్లు వంటి ప్రతిపాదనలు దేవస్థానం చేసియుడలేదు. దర్శన, అర్జిత సేవల టికెట్లు ధరల పెంపుదల చేయుటకు కూడా ఎటువంటి నిర్ణయం తీసుకుని యుడలేదు. దేవాలయ మరియు ధర్మాదాయ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఉత్తర్వుల మేరకు సామాన్య భక్తులకు ప్రాధాన్యత కల్పించుటకు గాను ఉచిత మజ్జిగ పంపిణీ, ఉచిత ప్రసాదం పంపిణీ, క్యూ లైన్ నందు మంచినీరు ఏర్పాటు, ఎండ వేడిమి నుండి ఉపశమనమునకు గాను షెడ్లు, భక్తులకు కాళ్లు కాలకుండా మేట్స్ తెల్లని పెయింట్ మొదలగు ఏర్పాట్లు చేయడమైనది, కాణిపాకం కాణిపాకం దేవస్థానం నందు దర్శన టికెట్లు ధర పెంపుదల ప్రతిపాదనలు లేవని, సామాన్య భక్తులకె ఎక్కువ ప్రాధాన్యత కల్పించుట జరుగుతుంది ఈవో పెంచల కిషోర్ తెలిపారు.

# హెచ్ ఆర్ హట్టి గౌడ చంద్రమ్మ మారమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న మడకశిర నియోజకవర్గం వైఎస్.ఆర్.సి. పి సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప





గుడిబండ స్వర్ణ సాగరం మే 12

గుడిబండ మండలం హెచ్ ఆర్ హట్టి గ్రామంలో వెలసిన గౌడ చంద్రమ్మ మారమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం సోమవారం స్వామివార్ల జాతర మహోత్సవంలో భాగంగా విశేష పూజలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మడకశిర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప .ఈ సందర్భంగా గౌడ చంద్రమ్మ మారమ్మ ను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. మహా మంగళహారతి తీర్థ ప్రసాదం స్వీకరించారు. ఆలయ అర్చకులు, వేదమంత్రాలతో ఈరలక్కప్పకు శాలువా కప్పి పూలమాలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గౌడ చంద్రమ్మ మారమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి గుడిబండ జిబి శివకుమార్ తనవంతుగా విరాళం గా 50,000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు జిబి శివకుమార్ నూ శాలువాతో సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశ్వత్ , స్థానిక వైసీపీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్ డి టి ని పరిరక్షించండి ప్రజా సంఘాల జె ఎ సి పిలుపు.

మడకశిర స్వర్ణ సాగరం మే 12




డి ఎచ్ పి ఎస్, బి సి వి, పి డి ఎస్ యు, ఏ పి ఎం ఆర్ పి ఎస్, సిపిఎం, ముస్లిం ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆర్ డి టి కి రావాల్సిన విదేశీ నిధులకు క్లియరెన్స్ ఇవ్వాల్సిందిగా కోరుతూ. నేడు మడకశిర పట్టణంలోని డాక్టర్ బి అర్ అంబేద్కర్ విగ్రహానికి పులా హారం వేసి ర్యాలిని ప్రారంభించి మడకశిర పురవిధులగుండా అర్థిటి నీ పరిరక్షించలని నినాదాలు చేస్తూ ర్యాలీ గా వెళ్లి మడకశిర తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి అర్థిటీ కి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు హైకోర్టు అడ్వకేట్ శివరామ కృష్ణ మాట్లాడుతూ రాయలసీమలో సామాన్యుడు నిత్యం కరువుతో యుద్ధం చేస్తున్నాడు,ఆకలితో, వేధించే అనారోగ్యంతో ఈ నేలమీద ప్రతి రోజు యుద్ధం చేసి జీవిస్తున్నాడు. కులాలకు అతీతంగా బడుగు జీవుల బతుకు కోసం గత ముప్పై ఐదు సంవత్సరాలుగా పోరాడుతున్న అర్థిటి సంస్థ ఉనికే ప్రశ్నార్థకం అవుతున్న సంక్లిష్ట సమయం ఇది. ప్రజాసంఘాల మద్దతుగా మనమంతా నినదించాల్సిన సమయమిదన్నారు. డి ఎచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం అర్ హనుమంతు

మాట్లాడుతూ లక్షలాది కుటుంబాలకు శాశ్వత గృహాలు నిర్మించి, ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందించి, క్రీడల్లో ప్రోత్సహిస్తూ, ఈ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా మేమున్నామంటూ హాస్పిటల్లో నిర్మించి ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను హక్కున చేర్చుకుని నిత్యం వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ అధినేత దివంగత ఫాదర్ విన్సెంట్ టెర్రర్ కి మరి ముఖ్యంగా యధావిధిగా ఆర్డిటి సేవలను కొనసాగిస్తున్న మంచు ఫెర్రర్ కి సమాజంలోని ప్రతి ఒక్కరు అండగా నిలుస్తుండడం గర్వించదగ్గ విషయమని కేంద్ర ప్రభుత్వం ఇంతటి ఘనకీర్తి గల సంస్థకు నిధులను నిలిపివేయడం దారుణమన్నారు. విదేశీ నిధులు నిలపడం వల్ల కేంద్ర ప్రభుత్వం ఆశించిన ప్రగతి సాధించదని దేశంలో ప్రతి ఒక్కరూ కుల మతాలకతీతంగా కలిసి ఉంటేనే దేశం శాంతియుతంగా ఉంటుందన్నారు. అందుకేచేయి చేయి కలుపి ఆర్ డి టి నీ రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. బహుజన చైతన్య వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగార్జున మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా విద్య, వైద్యం, మహిళా సాధికారికత, పొదుపు సంఘాలు, వికలాంగుల సంక్షేమం, గ్రామీణ కి క్రీడాకారులకు అధునాతన శిక్షణ, గూడు లేని నిరుపేదలకు గృహ కల్పన, ఇటువంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ పేదల జీవితాలు వెలుగు నింపుతున్న ఆర్డిటి సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో పేదల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నది. ఆంధ్రప్రదేశ్లోని రాయలసీమ జిల్లాలతో పాటు అనేక ప్రాంతాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు, ఓసి లో కూడా నిరుపేదలైన వారికి నిస్వార్థ సేవలు చేస్తున్న అర్ డి టి కి ఎఫ్ సి అర్ ఎ ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. తదనంతరం మడకశిర సీనియర్ అసిస్టెంట్ మురళీ కి వినతి పత్రం అందించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు .కార్యక్రమంలో గుడిబండ జడ్పీటీసీ సభ్యుడు భూతరాజు, ప్రజా సంఘాల జేఏసీ బీసీవీ ,పీడీ ఎస్ యూ, సిపిఐ,సీపీఎం,ఏపీ ఏం అర్ పి, ఎస్ ఎఫ్ ఐ,డి ఎచ్ పి ఎస్ .కేవీపీఎస్ , ముస్లిం ఐక్యవేదిక నాయకులు నారాయనప్ప, కేంచప్ప ,ఎం శ్రీనివాస్,ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు రామాంజీ,సి పి ఎం నాయకుడు రామాంజప్ప,పి డి ఎస్ యు నాయకుడు ఉమేష్ నాయక్,ముస్లిం ఐక్య వేదిక నాయకుడు వాషిం,తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ భూకబ్జాపై స్పందించండి సారూ?

## పేదలకు ఇచ్చిన భూమిలో ఆర్భాటంగా సొంత భవనం మండిపడుతున్న గ్రామస్తులు





పెళ్లకూరు స్వర్ణసాగరం మే 12.

రాష్ట్ర ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన భూమిలో ఓ సర్పంచ్ భూ కబ్జా చేసి ఆర్భాటంగా సొంత భవనం నిర్మించుకోవడంపై గ్రామస్తులు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడమే కాకుండా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఆనకవోలు గ్రామంలో ఉన్న నిరుపేదలకు 2001లో ఇళ్ల స్థలాలు మంజూరు చేసింది. అయితే అక్కడ సర్పంచ్ పేదలకు మంజూరు చేసిన ఇళ్ల స్థలాలను కబ్జా చేసి ఇంటి నిర్మాణంతో పాటు ప్రహరీ గోడ ఏర్పాటు చేసుకోవడం అన్యాయం అంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై గతంలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు కూడా చేసినప్పటికీ స్పందించలేదని ఆరోపించారు. పేదలకు అండగా నిలవాల్సిన సర్పంచ్ పేదల భూములను ఆక్రమించుకోవడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై పూర్తి స్థాయిలో పరిశీలించి పేదలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



స్వర్ణ సాగరం డోర్నకల్ మే 12

మాజీ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్,సోమవారం కురవి, డోర్నకల్ మండలాల్లో పర్యటించారు.మాజీ ఎంపీపీ డి.ఎస్ బాలు నాయక్ కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అలాగే పరామర్శలు, వేడుకలకు హాజరయ్యారు.ఆయన వెంట జిల్లా మార్కెట్ మాజీ చైర్మన్ విద్యాసాగర్,మాజీ జెడ్పీటిసి కమల రామనాథం,హైమావతి, సొసైటీ చైర్మన్ బిక్షం రెడ్డి, రెడ్డమ్మ,తుమ్మ వెంకటరెడ్డి,మాజీ కౌన్సిలర్లు పోటు జనార్ధన్,బొరగల శరత్, నాయకులు న్యాయవాది రమేష్,యశోదర్ జైన్, కొత్త వీరన్న, మన్యు తదితరులున్నారు.

# ఆంజనేయ స్వామి విశేష పూజలో మాజీ ఎమ్మెల్సీ



అమరాపురంస్వర్ణ సాగరం మే 12

మండల పరిధిలోని వలస గ్రామపంచాయతీ నడలుడం గ్రామంలో నూతన ఆంజనేయ స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో సోమవారం మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పాల్గొని ఆంజనేయస్వామికి విశేష పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, టిడిపి మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పీటిసి నరసింహమూర్తి, శివ రుద్రప్ప, నాయకులు రఘు,నవీన్, మంజునాథ్, కరిదాసనహట్టి, కాంతారాజు డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, మాజీ ఎంపిటిసి చంద్రప్ప, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, ఆయకట్టు సంఘం అధ్యక్షులు గురు సిద్ధప్ప, తిప్పేస్వామి, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, రవి ,నిరంజన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెన్నప్ప, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు విద్యాసాగర్, నరసింహమూర్తిలు విచ్చేసిన ప్రముఖులకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# శివయ్య సేవలో కలవగుంట భరత్ రెడ్డి



శ్రీకాళహస్తి, స్వర్ణసాగరం

జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని పౌర్ణమి సందర్భంగా సోమవారం ప్రముఖ సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మిత్రబృందం భరత్ రెడ్డి కి సాంప్రదాయ బద్ధంగా ఆహ్వానం పలికి స్వామి అమ్మవార్ల దర్శనం ఏర్పాటు చేశారు. దర్శనం అనంతరం మృత్యుంజయ స్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వదించారు. వేద పండితులు స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మురళి యాదవ్, భాస్కర్ రెడ్డి, ధన శేఖర్, వెంకట ముని, లోక, గణేష్, రాజు, బాలు, మునిశేఖర్ రెడ్డి, చంద్రలు పాల్గొన్నారు.

# పరశురామేశ్వర సేవలో కోనసీమ జిల్లా కలెక్టర్...



ఏర్పేడు స్వర్ణసాగరం మే 12

శ్రీ పరశురామేశ్వర స్వామి వారి సేవలో కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ ఐఏఎస్ వారి సతీమణి మహేష్ నివేదిత స్వామివారి దర్శించుకున్నారు.వీరికి ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం ఏర్పాటు చేశారు తదనంతరం వినాయక స్వామి ఆశీర్వాద మండపం నందు వేద పండితులచే ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఆలయ మాజీచైర్మన్ బత్తలగిరి నాయుడు, కార్యనిర్వాహణాధికారి స్వామివారి దర్శన ఏర్పాటు చేశారు.

# అక్రమార్కులకు అడ్డాగా ఏర్పేడు మండలం





ఏర్పేడు స్వర్ణ సాగర మే 12

చోద్యం చూస్తున్న అధికారులు అక్రమార్కులకు అడ్డాగా ఏర్పేడు మండలం పుష్ప సినిమాను తలపిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. యదేచ్ఛగా రేషన్ బియ్యం అక్రమ రవాణా మట్టి ఇసుక నాటు సారాయి అనధికార బెల్ట్ షాపులు ఒకటేమిటి అన్ని వనరులను దర్జాగా అనుభవిస్తూ అధికారులను ప్రలోభ పెట్టడం సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. ఈ విషయమై సంబంధిత అధికారులకు ఫోన్ చేసిన సమాధానం రాకపోవడం గమనార్హం

గ్రామస్తులు ఈ విషయమై సంబంధిత అక్రమార్కులను ప్రశ్నించినప్పుడు వారు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తూ అధికారులు మా చెప్పు చేతల్లో ముడుపులు తీసుకుంటూ ఉన్నారని ఏమీ చేయలేరని చెప్పడం అక్రమార్కుల ధైర్యానికి నిదర్శనం.ఈ విధంగా అధికారుల తీరు ఉంటే సామాన్య ప్రజలకు భద్రత ఎక్కడా అని ప్రశ్నిస్తున్నారు.జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమార్కుల చర్యలను అరికట్టాలని ముక్తకంఠంతో కోరుచున్నారు.

# ఎంపీడీవో కు సమ్మె నోటీసు ఇచ్చిన గ్రామ పంచాయతీ కార్మికులు



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 12

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల ఎంపీడీఓ కు సమ్మె నోటీసు ను అందజేసిన మండల గ్రామ పంచాయతీ కార్మికులు ఈ సందర్భంగాపంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు మధు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు 21 వేల రూపాయలు జీతం పెంచాలనిచిత్తూరు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు ప్రపోజల్ పెడుతున్నారు కానీ బంగారుపాళ్యం, తగ్గువారిపల్లి,సెక్రటరీలు గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రపోజల్స్ సిస్టం డిపిఓ కి అందజేయడం లేదని తెలియజేశారు ప్రపోజల్ సిస్టం సక్రమంగా పంచాయతీ కార్యదర్శులు పెట్టకపోవడం వలన గ్రామపంచాయతీ కార్మికులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారుఈ విషయంపై ఈనెల 20 వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నామని ఈ సమ్మెలో మేము కూడా పాల్గొంటామని సమ్మె నోటీసును బంగారుపాళ్యం మండల ఎంపీడీవో కు అందజేశామని తెలిపారుఈ ప్రపోజల్ ను డిపిఓ పంపకపోతే ఈ సమ్మెను కొనసాగిస్తామని మధు తెలిపారు అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ మీ సమస్య ఏదైతే ఉందో మీ ప్రపోజల్ సిస్టంలో కార్యదర్శులతో మాట్లాడి ప్రపోజల్ పెట్టిస్తానని ఎంపీడీవో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల అధ్యక్షులు మధు,బాలాజీ, సుబ్రహ్మణ్యం,పొన్మని, తదితరులు పాల్గొన్నారు

# టిటిడి కళ్యాణ మండపం పనులు త్వరగా ప్రారంభించండి



## తెలుగు గంగ అధికారుల అభ్యంతరం తొలగిపోయింది

## టిటిడి ఈఓ శ్యామల రావు ను కోరిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

సత్యవేడు స్వర్ణ సాగరం మే 12

సత్యవేడు లో టిటిడి కళ్యాణ మండపం పనులు త్వరగా ప్రారంభించాలని టీటీడీ ఈవో శ్యామల రావును ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు.సోమవారం ఉదయం తిరుపతిలోని టిటిడి అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ కు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేరుకొని టిటిడి ఈఓ శ్యామలరావు, టిటిడి చీఫ్ ఇంజనీర్, ఎస్టేట్ ఆఫీసర్ లను కు ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యవేడులో టిటిడి కళ్యాణ మండపం నిర్మాణానికి అభ్యంతరం తెలిపిన తెలుగు గంగ అధికారులు సైతం తమ అభ్యంతరాన్ని ఉపసంహరించుకుంటూ అధికారికంగా లేఖ ఇచ్చారని ఎమ్మెల్యే గుర్తు చేశారు.కళ్యాణ మంటపానికి అవసరమైన స్థలం కేటాయించడంతో పాటు టిటిడి ఉన్నతాధికారుల సమక్షంలో ఇప్పటికే భూమిని రెవిన్యూ, తెలుగు గంగ అధికారులతో జాయింట్ సర్వే చేసి పెగ్ మార్క్ కూడా ఇచ్చామన్నారు.టిటిడి కళ్యాణ మండపం నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించి పూర్తి చేస్తే తన ప్రాంత ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే ఆదిమూలం టిటిడి ఈఓ కు విన్నవించారు.తన విజ్ఞప్తికి టిటిడి ఈఓ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే ఆదిమూలం తెలిపారు.

# 17 వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి.

## యువజన నాయకుడు నాగార్జున పిలుపు.

వరదయ్యపాలెం స్వర్ణ సాగరం మే 12



వరదయ్యపాలెం లోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఏఐవైఎఫ్ జాతీయ మహాసభల పోస్టల్ ఆవిష్కరించడం జరిగింది ఆయన ఈనెల 15. 16. 17. 18 తిరుపతిలో జరుగుతున్న ఏఐవై ఎఫ్ 17వ జాతీయ మహాసభలు నియోజకవర్గ స్థాయిలో ఉన్న యువత యువకులంద రూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలో యువతకు రానున్న కాలంలో భవిష్యత్తు తరాలకై అందరికీ విద్యా. వైద్య.ఉపాధి.కొరకు జరిగే ఈ మహాసభలో చాలా విలువైనవని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని.నిరుద్యోగ భృతి. ఇవ్వాలని 2020 నూతన జాతీయ విధానాన్ని రద్దు చేయాలి ఎన్నికల సంస్కరణలు తీసుకురావాలి ప్రభుత్వ రంగాలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలినీ సేవ్ ఇండియా చేంజ్ ఇండియా. అవినీతి అంతం ఏఐవైఎఫ్ పంతం. మా దేహం ముక్కలైనా ఈ దేశాన్ని ముక్కలు కాని దేశ రక్షణ కొరకు జరిగే ఈ మహాసభలు అందరూ పాల్గొని ఈ మహాసభ జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ సత్తెడు నియోజకవర్గ ఇన్చార్జి తరుణ్ కుమార్ సీనియర్ సిపిఐ నాయకులు సిద్దులయ్య. చంద్రశేఖర్. విద్యార్థి సంఘ నాయకులు మోహన్. మహేంద్ర తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పౌర్ణమి పూజలు



బైరెడ్డిపల్లి స్వర్ణసాగరం మే 12:-

వైశాఖ మాస పౌర్ణమి(తమిళ్ చిత్ర పౌర్ణమి) సందర్భంగా బైరెడ్డిపలె మండల పరిధిలోని కుప్పనపల్లి గ్రామంలో వెలసిన శ్రీ కాలభైరవ స్వామి వారికి సోమవారం అర్చకులు మురళీధరాచార్యులు పుణ్యాహవాచనం ,కలశ పూజ, ధ్వజస్తంభ పూజ , జరిపి మూలవర్లకు పంచామృత అభిషేకములు జరిపి సుగంధ పుష్పాలతో అలంకరించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమమునకు లక్ష్మీ దేవరాజు, కృష్ణప్ప, రమణప్ప, మునస్వామి, జైపాల్, రవిచంద్ర, కుప్పనపల్లె గ్రామస్తులు తమిళనాడు నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అర్జీలు స్వీకరించిన తహశీల్దార్



వరదయ్యపాలెం స్వర్ణ సాగరం మే 12

వరదయ్యపాలెం మండలం తహశీల్ధార్ కార్యాలయం లో సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఆర్జిదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వారితో మాట్లాడుతున్న వరదయ్యపాలెం తహశీల్దార్ రాజశేఖర్.వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కారం కొఱకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్టు అర్జీ దారులు కొందరు తెలిపారు.

# ప్రజల సంక్షేమం కోసం పల్లె నిద్రలో సీఐ జయచంద్ర

### వెదుల్ల చెరువు లో చురుగ్గా పాల్గొన్న ప్రజలు

**రేణిగుంట స్వర్ణ సాగరం మే 12**



పల్లె నిద్రలో భాగంగా వెదలచెరువు గ్రామంలో అక్కడ ప్రజలతో మరియు పిల్లలతో సంయుక్తంగా భేటీ ఏర్పాటు చేసి గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను తెలుసుకొని, సైబర్ క్రైమ్ మహిళపై జరుగుతున్న అత్యాచారాలు, సైబర్ నేరాలు శక్తి యాప్ యొక్క ఆవశ్యకత గురించి రేణిగుంట సీఐ జయచంద్ర తెలీయపరిచారు. గ్రామ ప్రజలు సమావేశానికి ఇష్ట పూర్వకంగా పాల్గొని సీ.ఐ జయ చంద్ర సూచనలను జాగ్రత్తగా విన్నారు. పోలీస్ వారు సూచించే ప్రతి కార్యక్రమాన్ని అర్థం చేసుకున్న ప్రజలు సీ. ఐ, పోలీస్ సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీ. ఐ జయ చంద్ర చిన్న వేసవి సెలవుల్లో చదువు పట్ల అవగాహన పెంచే డ్రాయింగ్ పుస్తకాలు, పెన్నులు పంచారు.

# స్వామివార్లను వైభవంగా గ్రామోత్సవం



**కాణిపాకం మే 12 స్వర్ణ సాగరం**

స్వామివార్లను వైభవంగా గ్రామోత్సవం. కాణిపాకం శ్రీ వరసిద్ది వినాయక స్వామివారి దేవస్థానం నందు సోమవారం చిత్ర పౌర్ణమి సందర్భంగా ప్రధాన ఆలయము మరియు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వరదరాజ స్వామి వారి ఆలయము నందు శ్రీ స్వామివార్లను వైభవంగా గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది, ప్రధాన ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకం మరియు గ్రామోత్సవం ఉభయదారులు గణపతి పుల్లై వారి కుటుంబ సభ్యులు ఐరాల వాస్తవ్యులు నిర్వహిస్తారు, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ వాసు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కల్లా అన్నదానం గొప్పది,



### గత 47 సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్న దాత నారాయణరెడ్డి,తండ్రి చనిపోయిన తరువాత కూడా తన ఆశయాలను బతికిస్తున్న ఓ కొడుకు.

**గూడూరు, మే 12,**

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది.. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 47 సంవత్సరాల నుండి అన్నదానం నిర్వహిస్తున్న ఓ గొప్ప వ్యక్తి ఉదారత. తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవాలయంలో గత 47 ఏళ్ల క్రితం బీప్ రాఘవరెడ్డి అనే వ్యక్తి కేవలం 6 మందికి అన్నదానం చేయడం ప్రారంభించాడు. కాలక్రమంలో ఆ సంఖ్య రోజుకు పెరుగుతూ వచ్చింది. రాఘవరెడ్డి కాలం చెల్లడంతో అన్నదాన కార్యక్రమాన్ని ఆయన కుమారుడు నారాయణరెడ్డి తన భుజస్కంధాలపై వేసుకున్నాడు. అప్పటినుండి ఇప్పటివరకు అంటే సుమారు 47 సంవత్సరాల నుండి స్థానిక వీరభద్ర స్వామి దేవాలయంలో నిర్విఘ్నంగా ప్రతి వారం అన్నదానం నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం సుమారు 200 మందికి అన్నదానం చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు దాత నారాయణరెడ్డి. సేవకులు గా శివ, వినోద్, జిలాని బాషా తదితరులు పాల్గన్నారు.

# పహల్గామ్ ఉగ్రదాడిపై భారత ప్రతిచర్య,

### విజయవంతమైన ఆపరేషన్,సింధూర్,పురస్కరించుకుని ప్రత్యేక పూజలు.

### బీజేపీ జిల్లా నేత బోలా శీను.

**మనుబోలు,మే 12,**



పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాద దాడికి భారత ప్రభుత్వం ప్రతిచర్యగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో దేశ భద్రత, శాంతి కోసం ప్రార్థిస్తూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం ను బిజెపి జిల్లా నేత బోలా శీను నిర్వహించారు. భారత సైనికుల విజయానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, ,, దేశ ప్రజల క్షేమం కోసం ఈ పూజ నిర్వహించబడింది.ఉగ్రవాదం పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ పై జరుగుతున్న యుద్ధంలో భారత సైన్యానికి విజయం చేకూర్చాలని, దేశ ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న సైనికులు క్షేమంగా ఉండాలని.మోడీ టార్గెట్ ఇది దేశ ప్రజలారా,పిఓకె ని మన మోడీ భారత్‌కు అప్పగించడంఉగ్రవాదాన్ని పూర్తిగా అంతం చేయడం ఆయన లక్ష్యం అనిబోలా శీను బీజేపీ జిల్లా నేత తెలిపారు.

# మర్రి హనోక్,పాలిపోగు పోలయ్య భౌతికకాయాలకు నివాళులర్పించి రూ. 50,000/- ఆర్థిక సహాయం చేసిన వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్

**కనిగిరి స్వర్ణ సాగరం మే 12**

కనిగిరి పట్టాభిరామపురం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన వైసీపీ నాయకులు మర్రి పెద్ద పిచ్చయ్య,పాలిపోగు తిమోతి కుమారులు మర్రి హనోక్, పాలిపోగు పోలయ్య శనివారం పొగాకు బోర్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు డీ కొట్టడం తో బైక్ పై వెళ్తున్న ఇద్దరూ మృతి చెందారు.విషయం తెలుసుకున్న వైయస్ఆర్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ హనోక్, పోలయ్య ల భౌతికకాయాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించి ఇరువురి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యంగా ఉండాలని ఓదార్చి ఇద్దరి కుటుంబాలకు చెరో రూ. 25,000/- చొప్పున రూ.50,000/- ఆర్థిక సహాయం చేసి అన్ని విధాలుగా మీకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.హనోక్, పోలయ్య పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించినట్లు ఆయన తెలి పారు.ఈ కార్యక్రమంలో కనిగిరి మండల అధ్యక్షులు జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి,ఎంపీటీసీ పాపనబోయిన కోటమ్మ, పాపనబోయిన నాగేశ్వరావ ు,సైకం ఏడుకొండలు రెడ్డి ,ఆవుల తిరుపతిరెడ్డి,మర్రి స్టీఫెన్,బొజ్జా ఇసాక్,కొమ్మల యోసులు,మర్రి డేవిడ్, పాలిపోగు ఏసుదాసు,పాలిపోగు ఆరోను,మర్రి యోహాను,బలసాని నవయ్య,మోర రామిరెడ్డి, కంటూ కేశవ తదితరులు పాల్గొన్నారు.



# ఉర్దూ విద్యార్థుల కోసం ఎంఈఓ ల తో భేటీ అయిన మత పెద్దలు

### మాజీ సర్పంచ్ జీ.కే.మునీర్ అధ్యక్షతన వినతి పత్రం అందజేత

**రేణిగుంట స్వర్ణ సాగరం మే 12**

రేణిగుంట ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ఇతర పాఠశాలలకు బదిలీ విషయంపై సోమవారం ముస్లిం మత పెద్దలతో ఎంఈఓ లు ఇందిరా దేవి, రంగనాథన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గత సోమవారం కలెక్టర్ కు వినతి పత్రం అందించిన విషయం పై చర్చించారు. అనంతరం ఉర్దూ పాఠశాలను కొనసాగించాలని కోరుతూ ఎంఈఓ లకు వినతి పత్రాన్ని ముస్లిం మత పెద్దలు అందించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకుడైన టీడీపీ పార్టీ మండల సీనియర్ నాయకులు మాజీ పంచాయతీ ఉప సర్పంచ్ మునీర్ మాట్లాడుతూ రేణిగుంట పట్టణంలో ఉన్న 35 శాతం మంది ముస్లిం మైనారిటీ పిల్లల చదువుల కోసం ఉర్దూ పాఠశాలను కొనసాగించాలని కోరారు. ముస్లిం విద్యార్థులను పాఠశాలకు వచ్చే విధంగా మత పెద్దలందరూ కృషి చేస్తామని అన్నారు. విద్య అధికారులు చొరవ చూపి ఉర్దూ పాఠశాలను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ ముస్లిం మైనారిటీ నాయకుడు అఫ్రోజ్, ఖాసీం పీర్, జీలానీ, మహబూబ్ బాషా ముబారక్, మహబూబ్ బాషా, అష్రఫ్ ఆలీ, పెద్ద మసీదు ఖలీల్, గౌస్ పీర్, మేస్త్రీ మస్తాన్, గులాబ్ ఖాన్ మరియు జిలానీ



# రోగులకు వైద్యసేవలు అందించే నర్సులు అభినందనీయులు,









**గూడూరు, మే 12,**

రోగులకు దగ్గరుండి వైద్య సేవలు అందించే నర్సులు అభినందనీయమని ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ షరీనా తదితరులు తెలిపారు.ప్రపంచ నర్సింగ్ దినోత్సవం సందర్భంగా గూడూరు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.గడియారం స్థంభం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.గూడూరు పట్టణంలో ప్రపంచ నర్సింగ్ దినోత్సవం ఘనంగా జరిగింది.స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నుండి ఆసుపత్రి నర్సులు,సిబ్బందితో పాటు మైథిలి నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు ర్యాలీ నిర్వహించారు.ప్రపంచ నర్సింగ్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీ గడియారం స్థంభం వరకు కొనసాగింది.అక్కడ కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ షరీనా తదితరులుమాట్లాడుతూ..రోగులతో ఎక్కువ సమయం గడిపేది నర్సులేనని తెలిపారు.డాక్టర్లుగా కొద్ది సేపు మాత్రమే వారితో మాట్లాడుతామని,రోగికి వ్యాధి నయం అయ్యే వరకు ఉండేది నర్సులేనన్నారు.రోగులకు వారు అందించే వైద్య సేవలు అభినందనీయమని వివరించారు.ఈ కార్యక్రమంలో మైథిలి నర్సింగ్ కళాశాల నిర్వాహకులు ఎల్.వి రమణ బాబు తదితరులు పాల్గొన్నారు.

# నీటిపారుదల రంగానికి మొదటి ప్రాధాన్యతనివ్వండి. .

### కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను పక్కకు మళ్లించడం వలన ప్రాజెక్టులు ప్రమాద స్థితికి చేరుతున్నాయి.

### నిధులు కేటాయించి ఇరిగేషన్ వ్యవస్థను ఆధునికరించాలని బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ నెల్లూరు జల వనరుల శాఖ సెంట్రల్ డివిజన్ డి ఈ అనిల్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు.

**మనుబోలు, మే 12,**

నెల్లూరు జిల్లాలో మొదటి పంటకు నీరందించేందుకు 50 కోట్లు .ఓ ఎం పనులకు 5 కోట్లు. సంఘం నెల్లూరు బ్యారేజీలకు 45 కోట్లు ప్రభుత్వం బకాయిలు చెల్లించాల్సి ఉంది కేంద్ర నిధులు.. డ్రవ్ట్ మెయింటెనెన్స్ ఫండ్ 12 కోట్లు. జిల్లాలో చేసిన పనులకు నిధులు చెల్లించాల్సి ఉంది.సోమశిల లో దెబ్బ తిన్న ఆఫ్రాన్ పనులకు 13 కోట్లు.

సోమశిల హై లెవెల్ కెనాల్ పనులకు 195 కోట్లు . ఎస్ఎస్ కెనాల్కు 30 కోట్లు బకాయిల చెల్లింపు లు పెండింగ్లో ఉన్నాయి.అని మిడతల తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు డిజాస్టర్ మేనేజ్మెంట్ ఫండ్ క్రింద 284 కోట్ల రూపాయలు కేటాయించింది. అందులో ఒక్క రూపాయి కూడా ఇరిగేషన్,కోసంఉపయోగించలేదు. అలాగే కేంద్రం విడుదల చేసిన డ్రోవ్ట్ మానిటరింగ్ ఫండ్ ద్వారా చేసిన పనులు 12 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంది

ప్రమాద స్థితిలో ఉన్న శ్రీశైలం జలాశయానికి 2009 సంవత్సరం నుండి నిధులు కోసం ప్రభుత్వాన్ని కోరుతున్నారు.





గత 15 సంవత్సరాలుగా శ్రీశైలం ఫ్లంజ్ పూల్ పూడిక

పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు.

ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌లి ద్వారా బిందు సేద్యం చేసే పనిలో కూడా నెల్లూరు జిల్లాకు కోటి 50 లక్షలు ప్రభుత్వం బకాయిలు చెల్లించాల్సి ఉంది.

కేంద్ర ప్రభుత్వం శ్రీశైలం జలాశయం కోసం డివిడెంట్ రీఇన్వెస్టర్ ప్రాజెక్టు క్రింద పోయింది 1072 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు జల వనరుల వరకు నిధులు విడుదల చేయకపోయినా కేంద్రం ఇచ్చిన నిధులను గత10 సంవత్సరాలుగా పక్కదారిపట్టించాయిలి.జనజీవన వ్యవస్థకు. వ్యవసాయ రంగానికి. పారిశ్రామిక రంగానికి గుండెకాయ లాంటి ఇరిగేషన్ ను విస్మరించడం ప్రమాదకరం. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల కంటే జల వనరుల రంగానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఉన్న ప్రాజెక్టులను సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పొట్లూరు కోట కి చెందిన కావటి శిరీష. ప్రభాకర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నయన్ దూకుడు తగ్గడానికి రీజన్ అతనేనా..?

కోలీవుడ్ లేడీ సూపర్ స్టార్ నయనతార ఈమధ్య కాస్త దూకుడు తగ్గించిందని చెప్పొచ్చు. బాలీవుడ్ లో జవాన్ సినిమా చేసి సూపర్ హిట్ అందుకున్న నయనతార కోలీవుడ్ లో వరుస సినిమాలు చేస్తుంది. ఐతే ఎందుకో అమ్మడు ఇదివరకు అంత దూకుడు చూపించలేక పోతుంది. అంతేకాదు స్టార్ సినిమా ఆఫర్లు కూడా చాలా తగ్గిపోయాయి. ఇదివరకు అక్కడ టాప్ స్టార్స్ ఒకరు కాకపోతే మరొకరు నయనతారతో సినిమాలు చేస్తుంటారు.

ఆమె డేట్స్ అడ్జెస్ట్ కాకపోయినా సరే టైం ఇచ్చి మరీ ఆమెను తీసుకునే వారు. కానీ ఇప్పుడు పరిస్థితి చూస్తే అలా లేదు. నయనతారకు అవకాశాలు రాకపోవడం వెనక రీజన్ ఆమె ధనుష్ తో పడిన గొడవే అన్న టాక్ ఉంది. నయనతార పెళ్లి డాక్యుమెంటరీ పై ధనుష్ కేసు వేయడంపై తిరిగి నయన్ కూడా అదే రేంజ్ లో ఎటాకింగ్ కి దిగింది.ఐతే ఇక్కడ తప్పు ఎవరిది అన్నది పక్కన పెడితే నయన్ ధనుష్ మధ్య ఉన్న దూరం ఆడియన్స్ కు తెలిసింది. ఈ క్రమంలో ధనుష్ వల్ల నయనతారకు అవకాశాలు రాకుండా అవుతున్నాయి. కారణం అతనా కాదా అన్నది పక్కన పెడితే ధనుష్ తో నయన్ గొడవ ఆమె కెరీర్ మీద ఎఫెక్ట్ పడేలా చేసిందని చెప్పొచ్చు. ధనుష్ తో నయనతార కూడా కలిసి నటించింది. వాళ్లిద్దరు కలిసి నటించినప్పుడు ఎలాంటి గొడవలు లేవు.ఎప్పుడైతే ధనుష్ నిర్మాణంలో చేసిన నాన్ రౌడీ ధాన్ సినిమా క్లిప్ ని తన డాక్యుమెంటరీలో వాడిందో అప్పటి నుంచి ఆమెకు ధనుష్ తో దూరం పెరిగింది. ఇద్దరు ఎదురుపడ్డా పలకరించుకోలేనంతగా పరిస్థితులు వచ్చాయి. ఇలా స్టార్ హీరో స్టార్ హీరోయిన్ ఫైట్ పరిశ్రమకు మంచిది కాదని తెలిసినా కూడా వాళ్లు దాన్ని కొనసాగిస్తున్నారు.ఇక ఇదే దారిలో నయనతారకు రావాల్సిన అవకాశాలు కూడా కొన్ని మిస్ అవుతున్నట్టు తెలుస్తున్నాయి. మరి నయనతార ధనుష్ మధ్య ఈ డిస్టన్స్ ని ఎవరు దగ్గర చేస్తారన్నది చూడాలి. ఎవరికి వారు తమ సినిమాలు చేస్తూ ఉన్నా కూడా నయనతార కెరీర్ లో స్పీడ్ తగ్గిందన్నది మాత్రం ప్రత్యక్షంగా కనిపిస్తుంది.





జినాల్ జోషి ఒక ఫ్రేమ్ కోసం చాలా గ్లామ్



ఆకాంక్ష సింగ్ ఒక ఫ్యాషన్ ట్రెండ్ సెట్టర్ కూడా అయిన బహుముఖ నటి

# చరణ్, తారక్, ప్రభాస్ లా మహేష్ శ్రమించలేదా?



బాహుబలి సమయంలో ప్రభాస్, రానాలు సినిమా ప్రారంభానికి ముందు ఎలా సన్నధం అయ్యారో తెలిసిందే. ప్రభాస్ డ్యూయెల్ రోల్స్ పోషించాల్సి రావడంతో ఒక పాత్రకు బరువు పెరగడం..మరో పాత్రకు బరువు తగ్గడం జరిగింది. ప్రభాస్ బాడీలో ఈ మార్పు స్పష్టంగా కనిపించింది. అమరేంద్ర బాహుబలిలో కనిపిచండం కోసం భారీ దేహం... మహేంద్ర బాహుబలిలో కనిపించడం కోసం మరోలా శరీరంలో మార్పులు తీసుకురావాల్సి వచ్చింది. అందుకోసం ప్రభాస్ ఎంతో కష్టపడ్డాడు. ఒకకొన దశలో అనారోగ్యానికి గురయ్యాడు. భల్లాల దేవ పాత్ర కోసం రానా కూడా అంతే శ్రమించాల్సి వచ్చింది. భారీ దేహంతో కూడిన శరీరం కోసం తీసుకునే ఆహారంలో మార్పులు, కసరత్తులు చేసే సమయంలో మార్పులు ఇలా ఎన్నో చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత %-%ఆర్ ఆర్ ఆర్%-% సినిమా కోసం రామ్ చరణ్, ఎన్టీఆర్ కూడా అంతే శ్రమిం చారు. బ్రిటీష్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో చరణ్ భారీ దేహం...సిక్స్ ప్యాక్ లుక్ ఆ ట్రాన్స పర్మేషన్ చూసే స్టన్ అయ్యారంతా.

ప్రభాస్ కష్టమంతా అందులో కనిపించింది. అలాగే ఎన్టీఆర్ కొమారం భీమ్ రోల్ కోసం అంతకు మించి శ్రమించాడు. బరువు మరింతగా తగ్గి సిక్స్ ప్యాక్ లంగోటా లుక్ చూడొచ్చు. అడవి బిడ్డగా తారక్ ఎంతో శ్రమించాడు.

రాజమౌళితో సినిమా అంటే హీరో ఇలా తయారవ్వాల్సి ఉంటుంది. మహేష్ రాజమౌళి సినిమా విషయం బయటకు వచ్చినప్పుడు ఎన్టీఆర్ చేస్తున్నావ్ గా? జక్కన్న తో! సినిమా అంటే ఎలా ఉంటుందోనని ఓ షోలో ఆటపట్టించాడు. మరి మహేష్ అలా రెడీ అయ్యాడా? మిల్క్ బోయ్ ని జక్కన్న అంతగా కష్టపెట్టాడా? అంటే అదెక్కడా కనిపించడం లేదు. లుక్ పరంగా మహేష్ బాడీలో ఎలాంటి కొత్త మార్పులు రాలేదు. %-%గుంటూరు కారం%-% టైమ్ లో ఉన్న వెయిట్ లోనే కొనసాగుతున్నారు. వచ్చిన మార్పు ఏదైనా ఉంది? అంటే అది కేవలం ఒక్క హెయిర్ స్టైల్లో మాత్రమే. అంతకు మించి ఒక్క ఛేంజ్ కూడా మహేష్ లో రాలేదు.

విదేశాల్లో...ఆఫ్రికన్ అడవుల్లో ట్రైనింగ్ తీసుకున్నాడని ప్రచారం జరిగింది. కానీ అలా ట్రైనింగ్ తీసు కుంటే శరీరంలో కొన్ని మార్పులు కనిపిస్తాయి. స్కిన్ టోన్ మారుతుంది. ముఖంలో మార్పులొస్తాయి. కానీ అవెక్కడా మహేష్ లో కనిపించలేదు. దీంతో రాజమౌళి మహేష్ని పెద్దగా కష్టపెట్టినట్లు ఎక్కడా కనిపిం చడం లేదనే టాపిక్ మొదలైంది. మేకోవర్ టార్గెట్ లేకుండానే మహేష్ బరిలోకి దిగడంటున్నారు.